18 వ వసంతంలోకి
నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
చిత్తూరు | తిరుపతి
గురువారం | 3 అక్టోబర్ 2024 | పేజీలు 13

## శ్రీవారి సేవలో డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్

**తిరుమల, మేజర్‌న్యూస్:** వెంకటేశ్వరస్వామిని ఉపముఖ్యమంత్రి కొణిదెల పవన్‌కళ్యాణ్ దర్శించుకున్నారు. బుధవారం ఉదయం కుమార్తెలు ఆద్య, ఫలీనా అంజనా కొణిదెలతో కలిసి శ్రీవారిని దర్శించుకుని ప్రాయశ్చిత దీక్షను విర మించారు. చిన్న కుమార్తె ఫలీనా అంజన క్రైస్తవ మత ఆచారాలను పాటిస్తున్న నేపథ్యంలో ముందుగా కుమార్తె ఫలీనా అంజన వద్ద టీటీడీ నిబంధనల ప్రకారం డిక్లరేషన్‌పై సంతకం చేయించారు. తను మైనర్ అయినందున తండ్రి పవన్



కళ్యాణ్ కూడా సంతకం చేశారు. అనంతరం ఇద్దరు కుమార్తెలతో కలిసి వెంకటేశ్వరస్వామిని దర్శించుకు న్నారు. ఆలయంలోని రంగనాయ కుల మండపంలో ఉపముఖ్యమంత్రి కుటుంబా న్ని వేద పండితులు వేద ఆశీర్వచనం చేయగా ఆలయ అధికారులు శ్రీవారి తీర్థ ప్రసాదాలను అందజేశారు. అనంతరం తరిగొండ వెంగ మాంబ అన్నదాన సత్రంలో అన్నప్రసాదాన్ని తనిఖీ చేసి అన్నప్రసాదం స్వీకరించారు. అన్న ప్రసాద నాణ్యతను భక్తులను అడిగి తెలుసుకు న్నారు. ఉపముఖ్యమంత్రి బుధవారం రాత్రికి తిరుమలలోని బస చేసి గురువారం ఉదయం తిరుపతిలో వారాహి బహిరంగ సభలో పవన్ కళ్యాణ్ పాల్గొంటారు.

## స్వభావ్ స్వచ్ఛతలో అందరి భాగస్వామ్యం కావాలి

**జిల్లా కలెక్టర్ ఎస్.వెంకటేశ్వర్**

**స్వచ్ఛత అనేది ప్రతి ఒక్కరి బాధ్యతగా గుర్తించాలి : మున్సిపల్ కమిషనర్**





**తిరుపతి, మేజర్‌న్యూస్:** ప్రతి ఒక్కరు స్వభావ్ స్వచ్ఛత – సంస్కార్ స్వచ్ఛతపై అవగాహనతో పాటు భాగస్వామ్యం ఉండాలని జిల్లా కలెక్టర్ ఎస్.వేంకటేశ్వర్ తెలిపారు. బుధవారం ఉదయం స్థానిక కచ్చపి ఆడిటోరియం నందు మున్సిపల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో నిర్వ హించిన స్వచ్ఛతా హి సేవా -2024 కార్యక్ర మానికి ముఖ్యఅతిథిగా కలెక్టర్ ఎస్.వేంకటేశ్వర్, ఎమ్మెల్సీ సిపాయి సుబ్రహ్మణ్యం, మాజీ ఎమ్మెల్యే సుగుణమ్మ, మాజీ తుడా చైర్మన్ నరసింహ యాదవ్, మున్సిపల్ కమిషనర్ ఎన్.మౌర్య సంబంధిత అధికారులతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు స్వభావ్ స్వచ్ఛత – సంస్కార్ స్వచ్ఛతపై అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. ప్రతి అక్టోబర్ 2న గాంధీ జయంతిని పురస్కరించుకొని కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర ప్రభు త్వంతో అనుసంధానం చేసుకుంటూ స్వచ్ఛతా హి సేవా కార్యక్రమాలు నిర్వహించుకోవడం జరుగుతుందని తెలిపారు. ప్రతి సంవత్సరం మూడు నాలుగు రోజులు జరిగే కార్యక్రమం ఈ సంవత్సరం ప్రత్యే కంగా స్వచ్ఛతా హీ సేవా కార్యక్ర మంలో భాగంగా రెండు వారాల ముందు నుండి మొదలు పెట్టి ప్రతి రోజు కార్యక్రమాలు చేస్తున్నామని తెలిపారు. అలాగే బుధవారం రాష్ట్ర ముఖ్యమంత్రి కూడా కృష్ణా జిల్లాలో స్వచ్ఛతాహి సేవా కార్యక్రమంలో పాల్గొన్నారన్నారు. తిరుచానూరు పంచాయతీలో రోడ్డుపక్కన దాదాపు 60 అడుగుల వెడల్పు, అర కిలోమీటరు పొడవు, 15 అడుగుల ఎత్తులో గత 30 సంవత్సరాలుగా పేరుకుపోయిన చెత్తను గుర్తించి స్వచ్ఛతాహి సేవా కార్యక్రమంలో భాగంగా స్పెషల్ డ్రైవ్ కింద తీసుకొని సుమారు 2015 టన్నుల చెత్తను 600 లోడ్‌లను ట్రాక్టర్ల ద్వారా తొలగించి ఆ స్థలంను మినీ పార్కుగా ఏర్పాటు చేయుటకు చర్యలు తీసుకున్నామన్నారు. దీనివలన చుట్టు పక్కల నివసించే ప్రజలు సంతోషం వ్యక్తపరిచా రని తెలిపారు. పరిశుభ్రత అనేది కేవలం ప్రభు త్వమే కాకుండ ప్రజలందరూ భాగస్వామ్యంగా బాధ్యతతో కలిగి ఉండాలని, తడి, పొడి చెత్త వేరు చేసి చెత్త బండికి ఇవ్వాలని తెలిపారు. ప్రతి పౌరుడు స్వచ్ఛతమీద అవగాహన కలిగి ఉండాల ని, అలాగే ఎన్‌జీఓలు,

మిగతా 2లో

## శ్రీకాళహస్తీశ్వరస్వామి దేవాలయంలో
# వైకాపా పాలనలో అక్రమాలు

- అవినీతిపై ఈఓ అజాద్ విచారణ...
- దేవస్థానం ఏఈఓ ధనపాల్ సస్పెండ్



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:**

శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానంలో వైయస్సార్ పార్టీ నాయకులు చట్ట వ్యతి రేకంగా చేసిన పాపాలను ఇన్చార్జి ఈవో ఆజాద్ పరిశీలించి విచారణ ప్రారంభిం చారు. గోపురాలు, దుకాణాలుపై దృష్టి సాధించి వ్యాపారాలు చేస్తున్న ఉద్యోగుల పై నిఘా పెట్టారు. దేవస్థానం గోశాల ఏఈఓ ధనపాల్‌ను సస్పెన్షన్ చెయ్యడం జరిగింది. శ్రీకాళహస్తీశ్వరస్వామి దేవ స్థానం ఈఓ ఆజాద్ పరిపాలనపై తన దృష్టి సారించారు. ఆలయంలో అన్ని విభాగాలలో జరుగుతున్న అక్రమాలు, అవినీతి, అవకతవకలపై దృష్టి సారించా రు. గత 20ఏళ్లుగా ఆలయంలో కీలకం గా వ్యవహరిస్తున్న ఏఈఓ ధనపాల్‌పై బుధవారం సస్పెన్షన్ వేటు వేశారు. గోశాలనిర్వహణ పట్ల నిర్లక్ష్యంగా వ్యవహ రిస్తున్నందుకు సస్పెండ్ చేశారు. అంతే కాకుండా వైసిపి పాలనలో నాలుగు గోపు రాల వద్ద దుకాణాలు ఏర్పాటు చేయడం. కాంట్రాక్టు ఉద్యోగి గంగాధరం భార్యపేరుతో దుకాణాలు ఉండడా న్ని ఈఓ నిర్ధారించారు. రెగ్యులర్ ఉద్యోగులు, కాంట్రాక్టు ఉద్యోగులు, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు వారి కుటుంబ సభ్యులు ఎవరైనా టెండర్ల లో పాల్గొన కూడదు. ఆలయంలో వ్యాపారాలు చేయకూడదనే నిబంధ న ఉంది. ఈ నిబంధనను అతిక్ర మించి ఒక ఉద్యోగి భార్య పేరుతో దుకాణాలు ఏర్పాటు చేయడం, విక్రయిస్తున్న సరుకులుపై కూడా ఆయన నిఘా పెట్టారు. గతంలో దేవస్థానం పచ్చగడ్డి, పిడకలు, విభూది విక్రయించేది. అయితే 4 గోపురా లు వద్ద దుకాణాలు ఏర్పాటు చేసిన తర్వాత ప్రైవేట్ వారికి అప్పగించడాన్ని ఈఓ గుర్తించారు. అంతేగాకుండా ఆ దుకాణాల్లో ప్లాస్టిక్ వినియోగాన్ని పసి గట్టారు. వైసీపీనాయకులుతో అంటకాగిన ఈఓలు, అధికారులు, సిబ్బంది ఈ నిబంధనలను పట్టించుకోలేదు. సోషల్ మీడియాలో, కొన్ని పత్రికలలో అభ్యంత రాలు వచ్చినా ఎవరూ స్పందించలేదు. ఇటీవలే ఈఓగా అదనపు బాధ్యతలు తీసుకున్న చంద్రశేఖరఆజాద్ ఒక్కొక్కటిగా ప్రక్షాళన చేస్తున్నారు. పరిపాలనను గాడి లో పెట్టడానికి ప్రయత్నాలు ప్రారంభించా రు. ప్రయత్నాలు ఎంతవరకు సఫలం అవుతాయో తిరిగి

మిగతా 2లో

## పారిశుధ్యం అందరి బాధ్యత

**పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి**

**కలెక్టర్ సుమిత్ కుమార్**

**ఘనంగా మహాత్మా గాంధీజీకి నివాళి... స్వచ్ఛత ప్రతిజ్ఞ**

**చిత్తూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్:** పారిశుద్ధ్యం అందరి బాధ్యతని, పౌరుల భాగస్వామ్యంతోనే సంపూర్ణ పారిశుద్ధ్యం సాధ్యమవుతుందని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ తెలిపారు. బుధవారం మహాత్మా గాంధీ జయంతి స్వచ్ఛతా హీ సేవ-2024లో భాగంగా గాంధీ విగ్రహ కూడలిలోని మహాత్మా గాంధీ విగ్రహానికి జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్, చిత్తూరు శాసన సభ్యులు గురజాల జగన్ మోహన్,నగర



మేయర్ ఎస్ అముద, జాయింట్ కలెక్టర్ జి.విద్యాధరి, అసిస్టెంట్ కలెక్టర్ హిమవంశీ, కమిషనర్ పి.నరసింహ ప్రసాద్, ఆర్డీఓ శ్రీని వాసులు పూలమాలవేసి నివాళులర్పించారు. జిల్లా కలెక్టర్ మాట్లా డుతూ గాంధీ జయంతి పురస్కరించుకొని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా రెండు వారాల పాటు స్వచ్ఛతా హి కార్యక్రమాలు నిర్వహించినట్లు తెలిపారు. జపాన్, దక్షిణ కొరియా లాంటిదేశాల్లో ప్రజల భాగస్వామ్యంతోనే పారిశుద్ధ్యంలో అగ్రస్థానంలో ఉన్నాయని, ఇదేస్ఫూర్తితో పారిశుద్ధ్య నిర్వహణలో పౌరులు భాగస్వా మ్యం కావాలని పిలుపునిచ్చారు. పరిసరాలతో పాటు బస్టాండ్లు, రైల్వే స్టేషన్లు, మార్కెట్లు శుభ్రంగా ఉంచుకోవలసిన బాధ్యత అందరిపై ఉందన్నారు. ప్రతి ఒక్కరు పారిశుద్ధ్యం కోసం 100గంటలు కేటా యించాలని పిలుపునిచ్చారు. చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్ మాట్లాడుతూ స్వచ్ఛభారత్, స్వచ్ఛసేవలోభాగంగా చిత్తూరు నగరంలో నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో అనేక కార్యక్రమాలు చేపట్టామన్నారు. స్వచ్ఛ చిత్తూరు కోసం ప్రతి ఒక్కరూ ముందుకు రావాలన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు పారిశుద్ధ్య కార్య క్రమాలకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నట్లు చెప్పారు. కలెక్టర్ సహకారం తో చిత్తూరులో పీసీఆర్ కళాశాల, తాలూకా పోలీస్ స్టేషన్ వంటి పాత భవనాలను పునర్నిర్మించేందుకు ప్రత్యేక బ్యాంకు ఖాతా ప్రారం భించామని, చిత్తూరు అభివృద్ధికి ముందుకు వచ్చే వారితో కలిసి ముందుకెళ్తామన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా అధికారులు, ప్రజా ప్రతినిధులు స్వచ్ఛత ప్రతిజ్ఞ చేశారు. స్వచ్ఛతా హి సేవా స్ఫూర్తి ని చాటుతూ సెల్ఫీ పాయింట్లు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో రాజేష్ కుమార్ రెడ్డి, మాజీ మేయర్ కటారి హేమలత, కార్పొరేటర్లు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## గాంధీ చిత్రపటానికి కలెక్టర్ నివాళి



**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:**

మహాత్మా గాంధీ జయంతి సందర్భగా బుధవారం కలెక్టరేట్ కార్యాలయంలో మహాత్మా గాంధీ చిత్ర పటానికి తిరుపతి కలెక్టర్ ఎస్.వెంకటేశ్వర్ పుష్పాంజలి ఘటించి, నివాళులర్పించారు. కార్యక్రమం లో జేసీ శుభం బన్సల్, డీఆర్‌ఓ పెంచల కిషోర్ ఇతర సంబంధిత అధికారులు నివాళులర్పించారు.

## నేడు శ్రీవారి బ్రహ్మోత్సవాలకు అంకురార్పణం

**తిరుమల, మేజర్‌న్యూస్:** వెంకటేశ్వర స్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాలు అక్టోబర్ 4 నుండి 12 వరకు జరగనున్న దృష్ట్యా, 3వతేదీ రాత్రి 7 నుండి 8 గంటల వరకు శాస్త్రోక్తంగా అంకు రార్పణం జరగనుంది. వైఖానస ఆగమంలోని క్రతువుల్లో అంకురార్పణం లేదా బీజావాపనం అత్యంత ముఖ్యమైనది. ఏదైనా ఉత్సవం నిర్వహించే ముందు అది విజయవంతం కావాలని కోరుతూ స్వామివారిని ప్రార్థించేందుకు అంకురార్పణం నిర్వహిస్తారు. ఇందులో భాగంగా శ్రీవారి తరపున సేనాధిపతి అయిన విష్వక్సేనులవారు ఆలయ నాలుగు మాడవీధుల్లో ఊరే గింపుగా వెళ్లి బ్రహ్మోత్సవాల ఏర్పాట్లను పర్యవేక్షిస్తారు. అనంతరం అంకురార్పణ కార్యక్ర మాల్లో భాగంగా ఆలయంలో భూమాతకు ప్రత్యేక పూజలు నిర్వహించి పుట్టమన్నులో నవ ధాన్యాలను నాటుతారు. నవధాన్యాలకు మొలకలొచ్చేవరకు నీరు పోస్తారు. అంకురాలను ఆరోపింపజేసే కార్యక్రమం కాబట్టి ఇది అంకురార్పణం అయింది. అంకురార్పణం అంటే విత్తనం మొలకెత్తడం. అంకురార్పణ ఘట్టం తరువాత రంగనాయకుల మండపంలో ఆస్థానం నిర్వహిస్తారు. ఈ ఘట్టంతో శ్రీవారి వార్షికబ్రహ్మోత్సవాలకు నాంది పలికినట్లు అవుతుంది.

## బాలిక అనుమానాస్పద మృతిపై విచారణ చేపట్టాలి

**పుంగనూరు, మేజర్‌న్యూస్:** పట్టణంలో అపహరణకు గురైన అస్పియా అనుమానాస్పద మృతిపై జ్యుడిషియల్ విచారణ జరిపి దోషులను కఠినంగా శిక్షించాలని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి డా.టి.జనార్ధన్, ఎఐఎస్ఎఫ్ నేత మున్నా డిమాండ్ చేశారు. మూడు రోజులకు మునుపు జరిగిన బాలిక అపహరణ సంఘటన పుంగనూరుతో పాటు జిల్లా వ్యాపితం సంచలనం రేపి తీవ్ర ఉత్కంఠ నెలకొనిందని పేర్కొన్నారు. జిల్లా ఎస్‌పి సైతం ప్రత్యేక చొరవ చూపి కేసు దర్యాప్తుకు పూనుకొన్నా బాలికను రక్షించ లేక పోయారని తెలిపారు..పసి పిల్లలను అమానుషంగా హతమార్చే పైశాచిక ప్రవృత్తి గల హంతకులను ఛేదించి పట్టుకుని శిక్షించాలన్నారు ఈ కేసు పైసమగ్ర విచారణ అవసరమెంతైనా వుందని వారు డిమాండ్ చేశారు.

## గురుకుల పాఠశాలలో గాంధీ జయంతి

**వాకాడు, మేజర్‌న్యూస్:** వాకాడులోని డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ పాఠశాలలో బుధవారం గాంధీ జయంతి సందర్భంగా మహాత్మా గాంధీ జన్మదిన వేడుకలనుఘనంగా నిర్వహించారు. పాఠశాల కళాశాల ఇంచార్జ్ ప్రిన్సిపాల్ ఎం.విజయ్ కుమార్ గాంధీ చిత్రపటానికి పూల దండ వేసి నివాళు లర్పించారు. గాంధీ జీవిత విశేషాలను, స్వాతంత్ర్య ఉద్యమంలో గాంధీ పాత్ర గురించి విద్యార్థులకు సందేశాన్ని ఇచ్చారు.



## గ్రామ సభలలో ఉపాధి హామీ పనులను గుర్తించండి

**రామచంద్రపురం, మేజర్‌న్యూస్:** సమస్యల పరిష్కార వేదికలు గ్రామసభలు అని జాతీయ మోనిట రింగ్ కమిటీ సభ్యులు సుధాకర్ రెడ్డి అన్నారు. బుధవారం గాంధీ జయతిని పురస్కరించుకొని అనుప్పల్లి, నెత్త కుప్పం, గంగిరెడ్డిపల్లి గ్రామాలలో నిర్వహించిన గ్రామసభలలో మూనిట రింగ్ కమిటీ మరొక సభ్యుడు మోహన్ వేలుతో కలసి పాల్గొన్నారు. ఎంజిఎన్ఆర్ఇజిఎస్‌లో జరుగుతున్న పనులను తనిఖీ చేశారు. కూలీలతో ముఖాముఖి మాట్లాడారు. డ్వాక్రా సంఘాలకు అందుతున్న బ్యాంకు రుణాలు, వాటి వినియోగం పై మహిళా సంఘా సభ్యులతో కలసి చర్చించారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ దేశంలోనే మన రాష్ట్రం ఉపాధి హామీలో అగ్రస్థానంలో నిలిచిందన్నారు. గ్రామ సభలతో పనులను గుర్తించి ఆమోదించుకోవడంతో మహిళా సంఘాల సభ్యులు, ప్రముఖ పాత్ర పోషించాలన్నారు. ఈ కార్యక్రమంలో పద్మలత, ఎంపీడీవో శ్రీనివాసులు, దేవికి, వనజాక్షి, గురుమూర్తి, ఏపీఓ హంస వేణి, పంచాయితీ కార్యదర్శులు భువనేశ్వరి, సురేష్, సంజీవరెడ్డి, దినేష్ కుమార్, అంగన్వాడి సూపర్వైజర్ వి, రేవతి,క్షేత్ర సహాయకుడు గిరిధర్ రెడ్డి, పురుషోత్తం , నరసింహారెడ్డి,తదితరులు పాల్గొన్నారు.




## ఘనంగా గాంధీ జయంతి

**వాకాడు, మేజర్‌న్యూస్:** వాకాడు మండల ప్రజా పరిషత్, తాసిల్దార్ కార్యాలయాలలో బుధవారం గాంధీ జయంతి కార్య క్రమాలు ఘనంగా నిర్వహించారు. గాంధీ 155వ జన్మదిన సంద ర్భంగా మహాత్మా గాంధీ చిత్రపటా నికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. వాకాడు తాసిల్దార్ రామయ్య మాట్లాడుతూ దేశానికి చేసిన సేవలు గురించి వివరించారు, అహింస గ్రామ స్వరాజ్యం, మద్యపాన నిషేధంతో పాటు దేశానికి సేవ చేసి స్వార్థం లేకుండా సమాజం కోసం కృషి చేశారన్నారు. వాకాడు ఎంపీడీవో మనోహర్ గౌడ్ మాట్లాడుతూ గాంధీజీ కలలు కన్న స్వరాజ్యం, గ్రామాల అభివృద్ధి ఎన్నోకార్యక్రమాల ద్వారా గ్రామాలు, ప్రజలు అభివృద్ధి, దేశం అభివృద్ధి చెందేలా గాంధీజీ ముఖ్య పాత్ర పోషించాం́న్నారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ, మండల పరిషత్ సిబ్బంది పాల్గొన్నారు. మండలంలోని ప్రభుత్వ కార్యాలయాలతో పాటు, విగ్రహాలకు పూలమాలు వేసి నివాళులర్పించారు.



## తపస్య పాఠశాల ఆధ్వర్యంలో 2కే రన్

**రేణిగుంట, మేజర్‌న్యూస్:** డాక్టర్ బషీర్ తపస్యా పాఠశాల ఆధ్వర్యంలో రేణిగుంట అంతర్జాతీయ విమానాశ్రయం వద్ద 2కే పరుగుల కార్యక్రమాన్ని తపస్య పాఠశాల అధినేత విక్రమ్ షాలి, డైరెక్టర్ కె.అనూష జండా ఊపి ప్రారంభించారు.ఈ పరుగుల కార్యక్రమంలో తిరుపతి జిల్లాలోని పలు పాఠశాలల విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. 250 మందికి పైగా విద్యార్థులు పాల్గొనగా, మొదటి, రెండవ, మూడవ స్థానాల్లో విజేతలకు బహుమతులు అందజేశారు.




## ఘనంగా వన్యప్రాణి వారోత్సవాలు

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** శ్రీవెంకటేశ్వర జంతుప్రదర్శనశాలలో వన్యప్రాణి వారోత్సవాలను బుధవారం జూపార్క్ క్యూరేటర్ సెల్వం ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. జూ క్యూరేటర్ సెల్వం మాట్లాడుతూ వన్యప్రాణి వారోత్సవాలు ఈనెల 8వ తేదీ వరకు జరుగుతాయన్నారు. చిన్నారులలో అడవుల సంరక్షణ, వన్యప్రాణుల సంరక్షణ, చిత్రలేఖనం వంటి కార్యక్రమాలను నిర్వహిస్తామన్నారు. మొదటిరోజు 200మంది విద్యార్థులకు చిత్ర లేఖనం, ఫ్యాన్సీ డ్రెస్ పోటీలను నిర్వహించామన్నారు. ఈ కార్యక్రమంలో జూ అధికారులు పాల్గొన్నారు.




## శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానంలో వైకాపా పాలనలో అక్రమాలు

(మొదటిపేజీ తరువాయి)

రాజకీయ ఒత్తిళ్లు వస్తాయో తెలియదు కానీ అధికార పార్టీ నాయకులు చేయాల్సిన కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించడం సంతోషించాల్సిన విషయం. అంతేగాకుండా గత వైసిపి పాలనలో జరిగిన ఇంజనీరింగ్ పనులుపై ఆయన దృష్టి సారించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఒక అధికారి జ్ఞాన ప్రసూన సదన్‌లోని ఒక ఒక గదిని శాశ్వతంగా నివాసం ఏర్పరచు కోవడం. అద్దె చెల్లించక పోవడం. ఇటీవలే ద్వారకా తిరుమల ఆలయానికి బదిలీ కావడం జరిగింది. ఆ అధికారి హయాంలో జరిగిన పనులుపై కూడా దృష్టి సారిస్తే ఎన్నో అక్రమాలు బయట పడే అవకాశాలున్నాయి. శ్రీకాళహస్తి శాసనసభ్యులు ఒక ప్రణాళిక బద్ధంగా శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం పరిపాలనను గాడి లో పెట్టి శివయ్య ఆదాయ వనరులను అన్ని విధాలుగా పెంచే ప్రయత్నంలో ఉన్నారని తెలుస్తున్నది. శివయ్య భక్తులు రాబోయే కాలంలో దేవస్థానం అన్ని విభాగాలలో ప్రక్షాళన జరిగి దేవస్థానం అభివృద్ధి చెందాలని శివయ్య భక్తులు కోరుతున్నారు.

## స్వభావ్ స్వచ్ఛతలో అందరి భాగస్వామ్యం కావాలి

(మొదటిపేజీ తరువాయి)

విద్యార్థులు, ప్రభుత్వ ఉద్యోగులు భావితరాలవారికి ఆదర్శంగా ఉంటూ ఎటువంటి జబ్బులకు లోను కాకుండా ఇంటి పరిసరలాను పరిశుబ్రంగా ఉంచుకోవాలని, ప్రతి శుక్రవారం డ్రైడేగా జరుపుకోవడం వలన డెంగ్యూ, మలేరియా వ్యాధులను అరికట్టవచ్చని తెలిపారు. మున్సిపల్ కమీషనర్ ఎన్.మౌర్య మాట్లాడుతూ గాంధీకి నివాళిగా స్వచ్ఛతాహిసేవా కార్యక్రమం ద్వారా గత రెండు వారాలుగా తిరుపతి పట్టణం నందు స్వచ్ఛతపై ప్రతి రోజు ప్రజలకు అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేసి పారిశుద్య కార్మికుల చేత పరిశుభ్రత చేయడం జరుగుతుందన్నారు. శానిటరీ వర్కర్స్ అందరు అంకిత భావంతో వారి యొక్క విధులను నిర్వహించారని తెలిపారు. స్వచ్ఛత అనేది ప్రతి ఒక్కరి బాధ్యతగా గుర్తించాలని ప్రతి ఒక్కరిలో మార్పు తప్పకుండా రావాలని అప్పుడే పరిసర ప్రాంతాలు శుభ్రంగా ఉంటాయని రాష్ట్రం బాగుంటే దేశం బాగుంటుందన్నారు. ఈ కార్యక్రమానికి టాటా కాన్సర్ కార్మికులకు ఫ్రీ హెల్త్ క్యాంప్ నిర్వహించారని, ఎస్.బి.ఐ వారు సోషల్ సెక్యూరిటీ కల్పించారని, పారిశుద్య కార్మికులకు పిపిఈ కిట్లు అందించారని, కిట్టు ఖాదీ బండార్ వారు కార్మికులు ఉచితంగా 500 టీ షర్టులు పంపిణీ చేసారని కమిషనర్ ప్రసంశాపత్రాలు ఇచ్చి అభినందించారు. స్వచ్ఛతా హి సేవా కార్యక్రమంలో భాగంగా గత 15 రోజులుగా నిర్వహించిన వివిధ ఆటల పోటీలలో, వేస్ట్ టు ఆర్ట్ పోటీలలో పాల్గొని గెలుపొందిన విద్యార్థులకు మొదటి బహుమతి గా నగదు రూ.10వేలు, రెండవ బహుమతిగా రూ.8వేలు, మూడవ బహుమతిగా రూ.5వేలు అందజేశారు. అలాగే రన్నింగ్ పోటీల్లో విజేతలకు నగదు బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కమిషనర్ చరణ్ తేజ రెడ్డి, డిప్యూటీ కమిషనర్ అమరయ్య, మాజీ తుడ చైర్మన్ నరసింహ యాదవ్, డి.ఎం.అండ్‌హెచ్‌ఓ శ్రీహరి, మున్సిపల్ అధికారులు, ఇంజనీర్లు, సంబందిత అధికారులు, విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఎవరికైనా సాయం చేస్తే మరిచిపో... ఇతరుల సాయం పొందితే గుర్తుంచుకో

### మాజీ ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** మహాత్మ గాంధీ 155వ జయంతి సందర్భంగా శ్రీకాళహస్తి దేవస్థానం మాజీ చైర్మన్ అంజూరు శ్రీనివాసులు ఆధ్వర్యంలో శ్రీకాళహస్తి పట్టణం గాలిగోపురం వద్ద ఉన్న మహాత్మునికి పూలమాల వేసి నివాళులు అర్పించిన మాజీ శాసనసభ్యులు బియ్యపు మధుసూదన్ రెడ్డి. పట్టణ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు పగడాల రాజు, ఉత్తరాజీ శరవణ, కంట ఉదయ్ కుమార్, మున్నా జయశ్యామ్, పులి రామచంద్ర, పెరుమాళ్, గణేష్, ధన, జీవీకే రెడ్డి, యానాదయ్య, మనీ, శ్రీవారి సురేష్, ఆటో సురేష్. పత్తిమణి, వల్లం గోపి, ఫజల్, శీను, మల్లి, సాయి, నారాయణ, రవి, సుదరేష్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.



## విధులకు ఆటంకం కలిగించడం సరికాదు

### మేయర్‌కు సూచించిన ట్రాఫిక్ సీఐ నిత్య బాబు

**చిత్తూరు బ్యూరో, మేజర్‌న్యూస్:** జిల్లా కేంద్రమైన చిత్తూరు నగరంలో నిత్యం ట్రాఫిక్ సమస్య జఠిలంగా మారుతుండ డంతో జిల్లా ఎస్పీ మణికంఠ చండోలు ఆదేశాల మేరకు నగరంలో ట్రాఫిక్ ప్రక్షాళనకు శ్రీకారం చుట్టి నిత్యం ట్రాఫిక్ ను పర్యవేక్షించే తన విధులకు ప్రజలు వాహన చోదకులు స్వచ్ఛందగా సహకరించడం జరుగుతోందని చిత్తూర్ ట్రాఫిక్ సిఐ నిత్య బాబు పేర్కొన్నారు. అందులో భాగంగానే బుధవారం గాంధీ జయంతిని పురస్కరించుకొని గాంధీ విగ్రహం కూడలిలో ట్రాఫిక్ ఆంక్షలు విధించి ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా చూస్తున్న సమయంలో నగరమేయర్ వాహనాన్ని నడుపుతున్న




వ్యక్తి నిబంధనలకు విరుద్ధంగా తమ వాహనాన్ని ప్రధాన రహదారికి మధ్యలో పెట్టడంతో తాను దాన్ని చూసి వాహనాన్ని పక్కన పెట్టాలని వారికి నచ్చచెప్పడం జరిగిందన్నారు. ఇంతలోనే మేయర్ కలుగజేసుకొని వీఐపీ వాహనాన్ని అంటే తన వాహనాన్ని పక్కకు తీయమంటావా అని తన విధులను అడ్డుకోవడం సమంజసం కాదని ఆమెకు చెప్పడం జరిగిందన్నారు. ప్రజలకు సేవలు అందించే ప్రజాప్రతినిధులు, ప్రభుత్వ అధికారులందరూ ఐక్యమత్యంతో కలసి ప్రజలకు సహకరించాలని తాను మేయర్‌ను కోరినా మేయర్ ఆగ్రహంతో మాట్లాడడం శోచనీయమన్నారు. ప్రజాప్రతినిధిగా ఆమె తనకు సహకరిస్తున్నారని అయితే ప్రస్తుతం అలా ఎందుకు ప్రవర్తించారో అర్థం కావడం లేదన్నారు. నిత్యం రద్దీగా ఉండే ప్రాంతాలలో ట్రాఫిక్ ఆంక్షలు విధించడం దానిని పర్యవేక్షించడం ట్రాఫిక్, సివిల్ పోలీసుల బాధ్యతగా భావించి ప్రజలకు సేవలు అందిస్తున్నామన్నారు. తమకు సహకరించకపోయిన ట్రాఫిక్ నిబంధనలను పాటించి వాహన చోదకులు వాహనాలను నడపాలని ఆయన తెలిపారు. అలాగే చిత్తూరు శాసనసభ్యులు గురజాల జగన్మోహన్ సైతం పోలీసులకు సహకరిస్తానని వారి విధులు వారు సక్రమంగా చేసుకుంటే ఎట్టి పరిస్థితుల్లో సిఫార్సులు పోలీసులకు రాదు అని చెప్పడం అభినందనీయమని అన్నారు. అందరూ ఇలానే ఆలోచిస్తే ఎలాంటి సమస్య అయినా తృటిలో పరిష్కరించేందుకు అవకాశం ఉంటుందని కూడా ఆయన తెలిపారు.

## వేణుగోపాల స్వామి ఆలయంలో అన్నదానం

**కార్వేటినగరం, మేజర్‌న్యూస్:** కార్వేటి నగరం మేజర్ పంచాయతీ సుద్దగుంట గ్రామానికి చెందిన ఉసురు పాటి కుటుంబం చెందిన చెంగయ్య, చెంగమ్మ, యుపి వెంకటస్వామి,యు నాగమ్మ, గాది ఆదెయ్య, వెంకటమ్మ, వారి జ్ఞాపకార్థం కోసం ఆలయం వద్ద అన్నదాన కార్యక్రమం వారి కుటుంబ సభ్యులు బుధవారం నిర్వహించినట్లు ఆలయ అధికారి సురేష్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో వెంకటేశ్వర్లు, శ్రీనివాసరావు, కోటేశ్వరరావు, నాగయ్య, సులోచన వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## మహిళా వర్సిటీలో గాంధీ జయంతి వేడుకలు

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** గాంధీ జయంతిని పురస్కరించుకొని శ్రీపద్మావతి మహిళా విశ్వవిద్యాలయంలో గాంధీ జయంతి వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జాతీయ గీతాన్ని ఆలపించి, కళాశాల నాట్య విభాగం నుంచి సంగీతం, గాంధీ గేయాలను, భరతనాట్యం ప్రదర్శించారు. అనంతరం ఇన్చార్జి విసి ఆచార్య ఉమా గాంధీ సిద్ధాంతాలను మార్గదర్శకంగా తీసుకుని నైతిక విలువలను అనుసరిస్తూ సమాజాభివృద్ధికి దోహదపడాలని పిలుపునిచ్చారు. అలాగే సెల్ఫీ పాయింట్లో అధ్యాపకులు, విద్యార్థినిలు సెల్ఫీలు తీసుకున్నారు. స్వాతంత్ర సాధనలో భాగంగా నిర్వహించిన పోటీలలో విజేతలకు ధృవీకరణ పత్రలను విద్యార్థులకు అందజేశారు. ఈ కార్యక్రమానికి డీన్ స్టూడెంట్స్ ఎఫైర్స్, డీన్ సోషల్ సైన్సెస్ మేనేజ్మెంట్, డీన్ సైన్సెస్, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్స్, పిఆర్ఓ, ఉమెన్ స్టడీస్ విభాగం, కేంద్రము, ఇంజినీరింగ్, నర్సింగ్, ఆచార్యులు, అధ్యాపకులు, నాన్ టీచింగ్ సభ్యులు, విద్యార్థినిలు పాల్గొన్నారు.



## గాంధీజీ కన్న కలలు గ్రామ స్వరాజ్యం : ఎమ్మెల్యే

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** మహాత్మాగాంధీ జయంతి సందర్భంగా శ్రీకాళహస్తి పట్టణం రాజాగోపురం వద్ద నూతన గాంధీ విగ్రహాన్ని ఆవిష్కరించి మహాత్మునికి శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి. టిడిపి శ్రేణులు ఘనంగా నివాళులర్పించారు. అనంతరం నారద పుష్కరిణి వద్ద ఏర్పాటు చేసిన ఉచితవైద్య శిబిరంలో పాల్గొని వైద్య పరీక్షలు నిర్వహించుకున్నారు. ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి మాట్లాడుతూ గాంధీ దేశానికి అందించిన సేవలు అమూల్యమైనవని కొనియాడారు. గాంధీజీ కలలుగన్న గ్రామ స్వరాజ్యానికి పల్లెలు ప్రతిరూపాలని, తమ ప్రభుత్వం గాంధీజీ సిద్ధాంతాలకు అనుగుణంగానే పరిపాలిస్తోందని తెలిపారు. విజయవాడ వరద బాధితులకు కేంద్రం నిధులు కేటాయించడంపై ఆయన హర్షం వ్యక్తం చేస్తూ, కేంద్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలియజేశారు.



## మహిళా వర్సిటీలో వివిధ కోర్సులకు స్పాట్ అడ్మిషన్లు

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** శ్రీపద్మావతి మహిళా విశ్వవిద్యాలయంలో ఎంబీఏ, ఎంసీఏ, ఎంబీఏ మీడియా మేనేజ్మెంట్ కోర్సులకు స్పాట్ అడ్మిషన్లు డైరెక్టరేట్ ఆఫ్ అడ్మిషన్స్ డైరెక్టర్ ప్రొఫెసర్ పి.సువర్ణలతా దేవి ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 5వ తేదీ శనివారం 10 గంటలకు అడ్మిషన్స్ కు హాజరు కావాలన్నారు. ఏపీ ఐసెట్-2024లో అర్హత సాధించి ఇప్పటివరకు అడ్మిషన్ పొందని విద్యార్థినులు మాత్రమే ఈ స్పాట్ అడ్మిషన్స్‌కు అర్హులున్నారు. అర్హులైన విద్యార్థినులు తమఒరిజినల్ సర్టిఫికెట్స్‌తో యూనివర్సిటీ పరిపాలన కార్యాలయానికి హాజరుకావాలని ఆమె తెలిపారు. పూర్తి వివరాలకు వెబ్‌సైట్‌ను సందర్శించాలని కోరారు.

## టాస్క్ ఫోర్సులో గాంధీ జయంతి

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** ఎర్రచందనం అక్రమ రవాణా నిరోధక టాస్క్ ఫోర్స్ కార్యాలయంలో బుధవారం మహాత్మా గాంధీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. టాస్క్ ఫోర్స్ ఇంచార్జి, జిల్లా ఎస్పీ ఎల్.సుబ్బారాయుడు, టాస్క్ ఫోర్స్ ఎస్పీ పి.శ్రీనివాస్ హాజరై గాంధీ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు. దేశానికి గాంధీ చేసిన త్యాగాన్ని కొనియాడారు. అలాగే ఏసీఎఫ్ శ్రీనివాస్, ఆర్ఐ సురేష్ కుమార్ రెడ్డి, ఎస్ఐ రఫీ, ఎఫ్ఆర్ఓలు మురళీకృష్ణ, ప్రేమ, ఆర్ ఎస్ఐలు, సిబ్బంది అంజలి ఘటించారు.



## మురుగునీటి కాలువను నిర్మించండి

**కార్వేటినగరం, మేజర్‌న్యూస్:** జాతిపిత మోహన్‌దాస్ కరంచంద్ గాంధీ గారి జయంతి సందర్భంగా కార్వేటినగరం గ్రామపంచాయతీ ఆవరణంలో గ్రామీణ ఉపాధి హామీ గ్రామ సభకు స్థానిక సర్పంచ్ ధనుంజయవర్మ అధ్యక్షతన జరిగింది. గంగాధర్ నెల్లూరు నియోజకవర్గ బీసీసెల్ అధ్యక్షులు రవియాదవ్ మాట్లాడుతూ కార్వేటి నగరంలో ఉన్నటువంటి అనేక సమస్యలపైన స్పందించి ప్రజల సమస్యలను పరిష్కరించవలసిందిగా అర్హులకు పెన్షన్లు ఇంటి స్థలాలు కోట చెరువు హరిజనవాడ నుండి ధర్మరాజులు గుడి వరకు ఆర్ అండ్ బి ద్వారా నూతనంగా డ్రైనేజీ నిర్మించాలని గ్రామ సభ దృష్టికి తీసుకురావడం జరిగింది కార్వేటినగరం పంచాయతీలో స్మశాన వాటికలు ఆక్రమలు గురయేని వాటిని వెంటనే సర్వే నిర్వహించి ఆక్రమణలు తొలగించాలన్నారు. జాబ్ కార్డు కలిగిన వారందరికీ ఉపాధి హామీ పని కల్పించడం జరుగుతుందన్నారు. అనంతరం సర్పంచి ధనంజయవర్మ మాట్లాడుతూ ప్రస్తుతం ఎండలు విపరీతంగా కారణంగా తాగునీటిని పొదుపుగా వాడుకోవాలన్నారు. ఇంటి పన్నులు చెల్లించి అభివృద్ధికి సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ ఎంపీడీఓ లక్ష్మీపతి, పంచాయతీ కార్యదర్శి మణి పంచాయతీ సిబ్బంది సచివాలయ సిబ్బంది, అధికారులు పాల్గొన్నారు.



# శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానంలో భక్తుల రద్దీ

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానంలో బుధవారం మహాలయ అమావాస్యని పురస్కరించుకొని పితృదేవతల ఆత్మలను సంతృప్తిపరిచే విధంగా దక్షిణ కాశీగా పేరుందిన శ్రీకాళహస్తి సువర్ణముఖి నదిలో పలువురు పిండ ప్రదానం, తర్పణాలు వదిలే కార్యక్రమంను శాస్త్ర యుక్తంగా సాంప్రదాయ బద్ధంగా నిర్వహించారు. స్వర్ణముఖి పుష్కర ఘాటులు పిండ ప్రదానం చేసే వారితో కిటకిటలాడింది. పితృదేవతలను సంతృప్తి పరచడానికి మహాలయ పక్షాలు ఎంతో పవిత్రమైందని, మహాలయ అమావాస్య నాడు పితృ దేవతలకు పూజలు జరిపితే వారి ఆత్మ శాంతించి వంశాభివృద్ధి జరుగుతుందని వేద పండితులు ప్రకాశం పంతులు తెలిపారు. మహాలయ పక్షాలలో పితృదేవతలకు పూజలు నిర్వహించి పెండ ప్రదానం చేసి తర్పణాలు వదిలితే వారి ఆత్మలు శాంతించి సత్య లోకలకు వెళ్తాయని హిందూ సంప్రదాయంలో విశ్వాసం. మహాలయ పక్షాల్లో చివరి రోజు అయిన మహాలయ అమావాస్య పర్వదినాన అధికమంది తమ తమ పితృదేవతలకు పిండ ప్రదానం చేసి తర్పణాలు వదిలి ఆత్మలు శాంతించే విధంగా పూజలు జరుపుతారు. బుధవారం మహాలయ అమావాస్య కావడంతో శ్రీకాళహస్తి సువర్ణముఖినది ఒడ్డున పితృ దేవతలకు పిండ ప్రదానం చేసి తర్పణాలు వదిలే కార్యక్రమాన్ని నిర్వహించడానికి అధిక సంఖ్యలో స్థానికులతో పాటు వివిధ ప్రాంతాల నుంచి పలువురు విచ్చేశారు. దీంతో స్వర్ణముఖి నది ఒడ్డు జనసంద్రంగా మారింది. దక్షిణకాశీగా ప్రసిద్ధి చెందిన శ్రీకాళహస్తిలోని సువర్ణముఖి నదిలో మహాలయ అమావాస్య పర్వదినాన్ని పురస్కరించుకొని పితృదేవతలను సంతృప్తి చెందేవిధంగా పిండిప్రదానం చేసి తర్పణాలు వదిలారు. స్థానిక అర్చకులు ఆధ్వర్యంలో స్థానికులు, వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన వారు తమ తమ పితృదేవతలకు సాంప్రదాయ పద్ధతిలో శాస్త్ర యుక్తంగా పిండ ప్రదానం చేసి, సువర్ణముఖి నదిలో తర్పణాలు వదిలి పెట్టారు. బ్రాహ్మణులకు పలువురు దానధర్మాలు చేశారు. వేద పండితులు సింగరాజు ప్రకాశం పంతులు మాట్లాడుతూ మహాలయ అమావాస్య పక్షాలు పితృదేవతల పూజలకు ఎంతో ప్రధానమైనవి అని, మహాలయ అమావాస్య రోజు పితృ దేవతలను సంతృప్తి పరిచే విధంగా పిండ ప్రదానం చేసి తర్పణాలు వదలడం మూలంగా పితృదేవతలు ఆత్మలు శాంతించి వంశాభివృద్ధికి ఆశీర్వాదం లభిస్తుందన్నారు.



## భువనమ్మకు శాప్ చైర్మన్ సత్కారం

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** రాష్ట్ర ముఖ్యమంత్రి సతీమణి భువనమ్మను ఆంధ్రప్రదేశ్ క్రీడా ప్రాధికార సంస్థ(శాప్) చైర్మన్ అనిమిని రవినాయుడు బుధవారం ఉండవల్లిలోని వారి నివాసంలో మర్యాదపూర్వ కలిసి జ్ఞాపికను అందజేసి శాలువతో సత్కరించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనకు శాప్ చైర్మన్ పదవి రావడానికి కృషి చేసిన భువనమ్మకు కృతజ్ఞతలు తెలిపారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి తీసుకొచ్చేందుకు రాష్ట్రం మొత్తం రవి నాయుడు చేసిన కృషికి కష్టానికి తగిన ఫలితం దక్కిందని రవి నాయుడును భువనమ్మ అభినందించారు. భువనమ్మను శాప్ చైర్మన్ రవినాయుడు శాలువతో సత్కరించి, శ్రీవారి విగ్రహాన్ని జ్ఞాపికగా అందజేశారు. అనంతరం రవి నాయుడును భువనమ్మ ఆశీర్వదించి శాప్ చైర్మన్ పదవికి వన్నె తీసుకురావాలని భువనమ్మ కోరారు. రాష్ట్రంలోని వెనకబడిన గ్రామీణ యువతకు చేయూతనందించి క్రీడాకారులుగా తీర్చిదిద్ది దేశానికి మంచి క్రీడాకారులను అందించేందుకు శాప్ కృషి చేయాలని తెలియజేశారు. శాప్‌చైర్మన్ పదవినతో రాష్ట్ర కీర్తి, ప్రతిష్టలను నిలబెట్టేందుకు వినియోగిస్తానని రవినాయుడు తెలిపారు.



## సీఎం రిలీఫ్ ఫండ్‌కు బలిజ సోదరుల విరాళం

**నాయుడు పేట, మేజర్‌న్యూస్:**

బుధవారం సూళ్లూరుపేట నియోజకవర్గ టీడీపీ ఇంచార్జి నెలవల సుబ్రమణ్యం ఇంటి వద్ద మన ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ, పార్థసారధి దంపతుల చేతుల మీదుగా విజయవాడ వరద బాధితుల సహాయార్థంగాను నాయుడుపేట బలిజ సోదరులు అందరు కలిసి సీఎం రిలీఫ్ ఫండ్‌కు రూ.1,51,116లు అందచేశారు. ఈ కార్యక్రమంలో పగడాల శివ ప్రదీప్, ఆకుల కుబేరు మణి, హంస పృథ్వి చంద్, మాదిరి జలంధర్, గాజుల మోహన్ రావ్, కొరివి లక్ష్మన్నారాయణ, నానాబాల సుబ్బారావు, మసానం మహేష్, సునీల్, భవాని ప్రసాద్, గిరి ప్రకాష్, పోలూరు భాస్కర్ పాల్గొన్నారు.



## గాంధీజీ అడుగుజాడల్లో నడుద్దాం :మేయర్

**తిరుపతి, మేజర్‌న్యూస్:** అహింసే ఆయుధంగా మన దేశానికి స్వాతంత్రం సాధించిన జాతిపిత గాంధీజీ అడుగుజాడల్లో అందరూ నడవాలని నగర పాలక సంస్థ మేయర్ డాక్టర్ శిరీష, కమిషనర్ ఎన్.మౌర్య పిలుపునిచ్చారు. తిరుపతి నగరపాలక సంస్థ కార్యాలయంలో ఏర్పాటు చేసిన గాంధీ జయంతి కార్యక్రమంలో మేయర్‌డాక్టర్ శిరీష, కమిషనర్ ఎన్. మౌర్య, డిప్యూటీ మేయర్ ముద్ర నారాయణ, అధికారులు గాంధీజీ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి నివాళులర్పించారు. మేయర్ మాట్లాడుతూ అహింస, సత్యాగ్రహం వంటి వాటితో పోరాడి స్వరాజ్యం సాధించిన విధానం అందరికి స్ఫూర్తి దాయకమన్నారు. ఆయన చూపిన సత్యం, అహింస మార్గంలో అందరూ నడవాలని పిలుపునిచ్చారు. కమిషనర్ మౌర్య మాట్లాడుతూ స్వచ్ఛత ఈ సేవతా గాంధీ జయంతి జరుపుకోవడం మనందరికి గాంధీజీ స్ఫూర్తి దాయకం అన్నారు. ప్రతి ఒక్కరు తమ పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలన్నారు. పారిశుధ్యం మున్సిపాలిటీ బాధ్యతే కాదు ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ చరణ్ తేజ్ రెడ్డి, డిప్యూటీ కమిషనర్ అమరయ్య, మున్సిపల్ ఇంజనీర్లు తులసి కుమార్, గోమతి, డిఈలు, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, రెవిన్యూ ఆఫీసర్ సేతుమాదవ్, మేనేజర్ హాసీమ్, ఏసిపిలు బాలాజీ, రమణ పాల్గొన్నారు.



## వేడుకగా గాంధీ జయంతి

**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:**

జాతిపిత మహాత్మ గాంధీ జయంతిని పురస్కరించుకొని బుధవారం మండలంలోని పలు గ్రామ పంచా యతీల్లో వేడుకలను జరుపుకున్నారు. పంచాయతీ కార్యాలయాల్లో సర్పంచ్, డిడిఓల ఆధ్వర్యంలో గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. భారతదేశానికి స్వేచ్ఛయుతను కల్పించిన మహనీయుడు గాంధీజీ అని కొనియదారు.






## మత్తు పదార్థాల విక్రయంపై ఉక్కుపాదం మోపండి

### - ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్

**చిత్తూరు అర్బన్, మేజర్‌న్యూస్:** మత్తు పదార్థాల విక్రయించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ పోలీసు అధికారులకు సూచించారు. బుధవారం నగరం లోని స్థానిక లక్ష్మీ నగర్ కాలనీ నందు గల ఎమ్మెల్యే కార్యాలయం ఆవరణలో ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చిత్తూరు నియోజకవర్గ పరిశీలకులు పల్లెంటి సునీల్ కుమార్, ఒకటవ పట్టణ సీఐ జయరామయ్య, రెండవ పట్టణ సీఐ నెట్టి కంటయ్య , తాలూకా పోలీస్ స్టేషన్ వెస్ట్ , ఈస్ట్ సిఐలు శ్రీదర్ నాయుడు, శ్రీనివాసరావు, ట్రాఫిక్ సిఐ నిత్య బాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా చిత్తూరు నియోజకవర్గ ఎమ్మెల్యే మాట్లాడుతూ చిత్తూరు నియోజకవర్గ పరిసర ప్రాంతాలలో గంజాయి మట్కా, జ్యుదం, ఇతర రాష్ట్రాల నుంచి తీసుకువచ్చే మద్యాన్ని విక్రయించడం, నాటు సారాను తయారు చేయడం, వంటి సంఘటనలకు ఎవరైనా పాల్పడితే వారిపై కఠిన చర్యలు తీసుకోవాల్సిందిగా సంబంధిత పోలీసు అధికారులకు సూచనలు ఇచ్చారు. ఉదాహరణ చిత్తూరు నియోజకవర్గం గుడిపాల మండలంలోని రాసనపల్లిలో అక్రమ నాటు సారా, కర్ణాటక మద్యం గత ప్రభుత్వంలో విచ్చలవిడిగా కొనసాగింది ఇకపై ఉపేక్షించేది లేదు చిత్తూరు ఎమ్మెల్యే శ్రీ గురజాల జగన్ మోహన్ గారు.. బుధవారం మధ్యాహ్నం ఒంటిగంటకు లక్ష్మీ నగర్ కాలనీలోని ఎమ్మెల్యే కార్యాలయం నందు గల ప్రజా దర్బార్లో జాతిపిత గాంధీ జయంతి సందర్భంగా అహింస మరియు యువత మాదక ద్రవ్యాల వాడకం నియంత్రణపై చిత్తూరు నియోజకవర్గ పరిదిలో గల సీఐలతో కలిసి మీడియా ముఖంగా సందేశమిచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ టిడిపి ప్రభుత్వంలో రాసనపల్లిలోనే కాదు నియోజకవర్గ వ్యాప్తంగా అక్రమ సారా, గంజాయి ఇతర మత్తు పదార్థాల అమ్మకాలు వాడకంపై పూర్తిస్థాయిలో నిగా పెట్టమన్నారు. పోలీసులకు పూర్తి స్వేచ్ఛ ఇచ్చామన్నారు. అక్రమాలకు పాల్పడితే ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. సీఎం చంద్రబాబు నాయుడు అక్రమార్కులను సహించరని గుర్తు చేశారు. పారదర్శక పాలన అందిస్తామన్నారు. విధి నిర్వహణలో పారదర్శకంగా వ్యవహరించమని పోలీసులకు ఎమ్మెల్యే సూచనలు ఇచ్చారన్నారు. ఇది హర్షనీయం అన్నారు. యువత చెడు మార్గాన నడవకుండా గాంధీజీ కలలుగన్న స్వరాజ్యాన్ని సాధించడానికి భాగస్వామ్యం కావాలన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు పోలీసులు సిబ్బంది, టిడిపి చిత్తూరు నియోజకవర్గ పరిశీలకులు పల్లెంటి సునీల్ కుమార్ చౌదరి , ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు పాల్గొన్నారు.

## విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దాలి : డీఈఓ శేఖర్

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** ప్రతి పాఠశాలలో స్కౌట్ అండ్ గైడ్స్ యూనిట్లు ఏర్పాటు చేసి, విద్యార్థులకు చిన్నతనం నుండే సేవాభావం, క్రమశిక్షణ, దేశభక్తి వంటి ఉన్నత విలువలు అలవరిచేందుకు స్కౌట్స్ మాస్టర్లు కృషి చేయాలను జిల్లా విద్యాశాఖధికారి డాక్టర్ వి.శేఖర్ కోరారు. తిరుచానూరులోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరుగుతున్న స్కౌట్ మాస్టర్ల అడ్వాన్స్ కోర్స్ శిక్షణా కార్యక్రమాన్ని బుధవారం అయన పరిశీలించారు. విద్యాశాఖధికారి డాక్టర్ వి.శేఖర్ మాట్లాడుతూ స్కౌట్స్ అండ్ గైడ్స్ యూనిట్లు ఉన్న పాఠశాలలో విద్యార్థుల ఎంతో క్రమశిక్షణతో నడుచుకుంటూన్నారని, విద్యార్థుల తల్లి, దండ్రులు కూడా తమ పిల్లలను తప్పక స్కౌట్స్ అండ్ గైడ్స్ చేర్పించాలని కోరారు. అనంతరం మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాలవేసి పుష్పాంజలి ఘటించారు. రాష్ట్ర శిక్షణా శిభిరాధికారి శివనాగి రెడ్డి నుండి పరిశీలించి, పరీక్షలు నిర్వహిస్తారని చెప్పారు. సెప్టెంబర్ 29 నుంచి అక్టోబర్ 4 వరకు ఉమ్మడి చిత్తూరు జిల్లా స్కౌట్ మాస్టర్లకు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిషనర్ ఎం.ఎం.రెడ్డి, జిల్లా ఉపాధక్షులు కుప్పిరెడ్డి, రాష్ట్ర నిర్వాహక సహాయ కమీషనర్ కోటేశ్వరరావు, బాలి ప్రసాద్, వెంకటేశ్వర్లు, వెంకటముని, పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు మురళి పాల్గొన్నారు.




## అహింసా విధానంతోనే ఆశయాలు సాధ్యం : ఎమ్మెల్యే గురజాల

**చిత్తూరు అర్బన్, మేజర్‌న్యూస్:** అహింసా విధానం తోనే జాతి పిత మహాత్మా గాంధీ స్వాతంత్రం సాధించారని చిత్తూరు నియోజకవర్గ ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ తెలిపారు. బుధవారం చిత్తూరు జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మహాత్మా గాంధీ జయంతి వేడుకలను తెలుగుదేశం పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ కార్య క్రమానికి ముఖ్యఅతిథిగా చిత్తూరు నియోజకవర్గ ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ విచ్చేశారు. ఇందులో భాగంగా మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ఎంతోమంది స్వాతంత్ర సమరయోధుల పోరాటం ద్వారా మన దేశానికి స్వాతంత్రం లభించిందని బ్రిటిష్ సామ్రాజ్యంలో బానిసత్వం అని బోధించిన స్వాతంత్ర సమరయోధులు స్వేచ్ఛా స్వాతంత్రం కావాలని ప్రజాస్వామ్యం కోసం అహర్నిశలు కృషి చేయడం జరిగిందన్నారు. అనంతరం జిల్లా తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి కోదండ యాదవ్, చిత్తూరు నగర మేయర్ అముద, జిల్లా పార్టీ కార్యాలయ కార్యదర్శి మోహన్ రాజ్ తదితరులు మాట్లాడుతూ భారత జాతి కోసం మహాత్మా గాంధీ ఆంగ్లేయులతో పోరాడి మనకు స్వాతంత్రం తెచ్చిన మహాత్మా గాంధీ సేవలను, త్యాగాలను స్మరించుకోవడం, వారి అడుగుజాడలలో నడుచుకోవాల్సిన బాధ్యత మనపై ఉందన్నారు. ఈ




కార్యక్రమంలో రాష్ట్ర మొదలియార్ సంఘం అధ్యక్షులు త్యాగరాజన్, జిల్లా మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి ఫెరోజ్ ఖాన్, రాష్ట్ర పార్టీ ఎస్సీ సెల్ కార్యదర్శి అశోక్, మాజీ కార్పొరేటర్ వసంత్ కుమార్, మాజీ డిప్యూటీ మేయర్ సుబ్రి, జిల్లా వాణిజ్య విభాగ కార్యదర్శి గోపాల్, పార్లమెంట్ పార్టీ కార్యదర్శి సతీష్, నగర పార్టీ ప్రధాన కార్యదర్శి దుర్గా చౌదరి, చిత్తూరు నియోజవర్గ పరిశీలకులు సునీల్ చౌదరి, ఎక్స్ కార్పొరేటర్ శేషాద్రి, ఆనంద్, అతుబాయ్, మహిళా కార్యదర్శి అను, టీడీపి కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

## ఎడారిలో ఆకలితో అలమటిస్తున్న మా అక్కను కాపాడండి

### - ప్రభుత్వానికి చెల్లెలు సుధారాణి వేడుకోలు

**తిరుపతి ప్రెస్ క్లబ్,మేజర్ న్యూస్:** బ్రతుకుతెరువు కోసం మన దేశాన్ని విడిచి ఎడారి దేశంలోని మస్కట్ వెళ్లిన తన అక్క ఇంద్రాణిని కాపాడి స్వదేశానికి రప్పించాలని చెల్లెలు సుధారాణి,కుమారుడు జాన్సన్ లు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. బుధవారం స్థానిక ప్రెస్ క్లబ్ లో మీడియా ముందు వారు మాట్లాడుతూ..ఇంద్రాణి భర్త మరణించడంతో కుటుంబాన్ని కాపాడుకోవాలనే చిన్న ఆశతో ఏడు



నెలల క్రితం దేశం కాని దేశానికి వెళ్లి అక్కడ ఓ ఇంట్లో పనిమనిషిగా చేరడం జరిగిందన్నారు.మొదట్లో ఒక నెల జీతం మాత్రం ఆమె పంపిందని,ఆ తరువాత ఇప్పటికీ ఒక్క రూపాయి కూడా పంపలేదని అన్నారు.ఆమె పనిచేసే ఇంటిలో సరైన తిండి కూడా తినక నానా ఇబ్బందులకు గురైందని విచారం వ్యక్తం చేశారు.ఇంటి యజమానులు పెట్టే చిత్రహింసలు భరించలేక ఆఖరికి వాళ్ళ ఇంటి నుండి పారిపోయి..ఎడారిలో తిండి లేక అలమటిస్తూ,ప్రాణాలను అరచేతిలో పెట్టుకుని బ్రతుకుతోందని కన్నీటి పర్యంతమయ్యారు.అంతకుముందు ఆ ఇంటి లో పనిచేస్తున్న సందర్భంలో ఇంద్రాణి ఫోనును యజమానులు పగలగొట్టడంతో..చాలా సార్లు వేరే వారి ఫోన్ నుండి వీడియో కాల్ ద్వారా ఆమె పడుతున్న నరకాన్ని కన్నీటితో తమకు వివరించడం జరిగిందన్నారు. దీనిపై తాము జిల్లా ఎస్పీ కార్యాలయంలో కూడా ఫిర్యాదు చేశామన్నారు. తమ మొర ఆలకించిన పోలీసు వారు చెన్నైలోని ఏజెంట్ కు ఫోన్ చేస్తే..అతని నుండి ఎలాంటి స్పందన లేదని వాపోయారు.కావున ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్,మంత్రి నారా లోకేష్ లు తమ బాధను ఆలకించి ఇంద్రాణిని గల్ఫ్ దేశం నుంచి స్వదేశానికి రప్పించాలని చేతులెత్తి వేడుకున్నారు.

## ఇద్దరు స్మగ్లర్ల అరెస్టు 63 ఎర్రచందనం దుంగలు స్వాధీనం

**తిరుపతిబ్యూరో, మేజర్‌న్యూస్:** తిరుపతి జిల్లా కేవీబీ పురం మండలం సమీపంలోని అడవుల్లో 63 ఎర్రచందనం దుంగలతో పాటు, ఇద్దరు స్మగ్లర్లు ను అరెస్ట్ చేసి, వారి నుంచి అడవి జంతువులు వేటాడే ఒక నాటు తుపాకీని టాస్క్ ఫోర్స్ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. తిరుపతి జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బారాయుడు ఆదేశాలతో టాస్క్ ఫోర్స్ ఎస్పీ పీ. శ్రీనివాస్ ఆధ్వర్యంలో కడప సబ్ కంట్రోల్ ఆర్ఐ ఎం.చిరంజీవులుకు చెందిన ఆర్ఎస్ఐ ఎం. మురళీధర్ రెడ్డి టీమ్ సోమవారం రాత్రి కేవీబీ పురం మండలం పచ్చారు మాను వద్ద కొంతమంది వ్యక్తులు ఎర్రచందనం దుంగలు మోసుకుని వెళుతూ కనిపించారు. అప్రమత్తమైన టాస్క్ ఫోర్స్ సిబ్బంది వీరిని హెచ్చరించి చుట్టుముట్టి ఇద్దరిని పట్టుకున్నారు. వారిని కేవీబీ పురం మండలానికి చెందిన వ్యక్తులుగా గుర్తించారు. వీరి వద్ద అడవి జంతువులను వేటాడే నాటు తుపాకీని స్వాధీనం చేసుకుని తిరుపతి టాస్క్ ఫోర్స్ పోలీసు స్టేషన్ కు



తరలించారు. ఈ కేసును ఎస్ఐ సీహెచ్ రఫీ నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. పారిపోయిన వారి కోసం ప్రత్యేక బృందాలతో గాలిస్తున్నారు. ఈ ఆపరేషన్ లో స్థానిక అటవీ శాఖ అధికారులు పాల్గొన్నారు.

## ముత్యాలమ్మకు సారె

**రామచంద్రపురం, మేజర్‌న్యూస్:** మండలంలోని రాయల్ చెరువు వద్దగల శ్రీ శక్తి పీఠం ఆవరణలో దేవి నవరాత్రి ఉత్సవాలకు బుధవారం అంకురార్పణతో ప్రారంభమైంది . పీఠంలో వెలసిన శ్రీ ముత్యాలమ్మ అమ్మవారికి రాయలచెరువు గ్రామస్తులు సంప్రదాయబద్ధంగా అమ్మవారికి సారె ను సమర్పించారు. 108 కళాశాలతో వివిధ రకాల సుగంధ ద్రవ్యాలతో అమ్మవారికి విశేషంగా అభిషేకలతో కూడి న ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. సాయంకాలం గ్రామస్తులు వారి వారి ఇంటి నుంచి పొంగళ్లను మంగళ వాయిద్యాలు పంబలి డప్పుల నడుమ ఆలయానికి తీసుకుని వచ్చారు. భక్తులు



తయారుచేసిన పొంగలను అమ్మవారికి నైవేద్యాలుగపెట్టి విశేష పూజలు జరిపారు అనంతరం భక్తులకు దర్శనంతో పాటు తీర్థ ప్రసాదాలను అందించారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు భక్తులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



## ముఖ్యమంత్రి పర్యటనకు కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు : కలెక్టర్, ఎస్పీ

**తిరుపతిబ్యూరో, మేజర్‌న్యూస్:** ఈ నెల 04వ తేదీన శ్రీవారి బ్రహ్మోత్సవాల నేపథ్యంలో శ్రీవారికి పట్టువస్త్రాలు సమర్పించడానికి రెండు రోజుల పర్యటనకు రానున్న రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పర్యటన నిమిత్తం బుధవారం తిరుపతి రేణిగుంట విమానాశ్రయం నందు ఇంటలిజెన్స్ అధికారులు, తిరుపతి జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు, కలెక్టర్ డా.ఎస్. వెంకటేశ్వర్, జెసి శుభం బన్సల్, డిఆర్వో, విమానాశ్రయ అధికారులు, ఇతర శాఖ అధికారులతో అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. తిరుపతి రేణిగుంట విమానాశ్రయం నుండి తిరుమల వరకు ముఖ్యమంత్రి పర్యటించు ప్రాంతాలను పరిశీలించారు. (రేణిగుంట విమానాశ్రయం, పద్మావతి గెస్ట్ హౌస్, శ్రీవారి గుడి, నాద నిరాజనం తదితర ప్రాంతాలు) తిరుమల టి.టి.డి ఉన్నతాధికారులు కలసి తిరుమల యందు పర్యటించు ప్రదేశాలలో క్షుణ్ణంగా పరిశీలించారు. ముఖ్యమంత్రి తిరుమల రాక సందర్భంగా తిరుపతి రేణిగుంట విమానాశ్రయం నుండి తిరుమల వరకు కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేయడం జరిగిందని, అలాగే అప్ ఘాట్, డౌన్ ఘాట్ నందు కూడా స్పెషల్ పోలీస్ టీం లచే క్షుణ్ణంగా తనికీలు నిర్వహించడం జరుగుతుందని అలాగే పర్యటన సమయంలో ట్రాఫిక్ కూడా ఎలాంటి ఇబ్బంది లేకుండా చూడడం జరుగుతుందని ఈ సందర్భంగా సీఎం సెక్యూరిటీ అధికారులతో, జిల్లా ఉన్నతాధికారులతో కలసి ఎస్పీ అడ్వాన్స్ సెక్యూరిటీ లైజన్‌ను నిర్వహించారు.

## మహాత్మా గాంధీ అడుగుజాడాల్లో ప్రతిఎక్కరూ నడవాలి : తిరుపతి ఎస్పీ

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్ :** జాతిపిత మహాత్మాగాంధీ 155 వ జయంతి సందర్భగా బుధవారం తిరుపతి జిల్లా ప్రధాన క్యాంపు కార్యాలయంలో మహాత్మా గాంధీ చిత్రపటానికి ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు ఘనంగా పుష్పాంజలి ఘటించి, నివాళులు అర్పించారు. గాంధీజి అడుగు జాడలను, ఆయన అందించిన సేవలను మనమందరం ఒక స్ఫూర్తిగా తీసుకుని ముందుకు వెళ్ళాలని ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ మోహన్ దాస్ కరంచంద్ గాంధీ 1869 అక్టోబర్ 2వ తేదీన గుజరాత్ లోని పోర్ బందర్‌లో ఒక సామాన్య సాంప్రదాయక కుటుంబంలో జన్మించారు. అహ్మదాబాద్ లో ప్రాథమిక విద్యను అభ్యసించి, న్యాయ విద్యను అభ్యసించడానికి బ్రిటన్ వెళ్లారు.



అనంతరం దక్షిణ ఆఫ్రికా వెళ్లి న్యాయవాద వృత్తిని అవలంభించారు. అక్కడ ఒక రోజు రైలు ప్రయాణంలో జాతి వివక్షను ఎదుర్కొన్నాడు. అప్పుడే గాంధీ జాతి వివక్షకు వ్యతిరేఖంగా పోరాటం చేసి, విజయం సాధించారన్నారు. 1914 సం'లో భారత దేశానికి తిరిగి వచ్చి గోపాల కృష్ణ గోఖలే ఆహ్వానం మేరకు భారత స్వాతంత్ర్య ఉద్యమంలో పాల్గొన్నారు. సత్యం, అహింసలే ఆయుధాలుగా చేసుకుని బ్రిటీష్ వారిని ఎదిరించి, శాంతియుతంగా పోరాడి దేశానికి స్వాతంత్రాన్ని అందించి చరిత్రలోనే గొప్ప వ్యక్తిగా, జాతిపితగా నిలిచారని కొనియాడారు. మహాత్మా గాంధీ చేసిన ఉద్యమాలు, సంస్కరణలు గుర్తుచేశారు. అలాంటి మహనీయుని ఆలోచనలు, సంస్కరణలు మన అందరికీ ఆదర్శప్రాయమని ఆయన అడుగుజాడల్లో అందరూ ముందుకు సాగాలని భారత దేశానికి స్వాతంత్ర్యాన్ని తీసుకువచ్చిన మహాత్మ గాంధీజి ప్రపంచానికే ఆదర్శనీయమన్నారు. 2007 నుంచి ఐక్యరాజ్యసమితి వారు గాంధీ జయంతిని "ప్రపంచ అహింసా దినోత్సవం" గా జరుపుకోవాలని ప్రకటించిన విషయం మనకు తెలిసిందేనన్నారు. దేశ అభివృద్ధికి గ్రామాలే పట్టుకొమ్మలు అనే గాంధీజీ ఆశయాలతో గ్రామాల అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం అనేక అభివృద్ధి కార్యక్రమాలను చేపడుతూ ఉంది. గాంధీజి అడుగు జాడలను, అందించిన సేవలను మనమందరం ఒక స్ఫూర్తిగా తీసుకుని ముందుకు వెళ్లాలనీ తెలిపారు. మానవ సేవయే – మాధవ సేవ అని జిల్లా ఎస్పి తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీలు వెంకట్రావు పరిపాలన, రవి మనోహరాచారి శాంతి భద్రత, నాగభూషణరావు నేరవిభాగం, శ్రీనివాస రావు సాయుధ దళం, ఏఆర్ డిఎస్పిలు రవీంద్ర రెడ్డి, రమణయ్య, చిరంజీవి, ఎస్బి సిఐ విక్రమ్, ఆర్ఐలు, ఆర్ఎస్ఐలు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రపంచం మెచ్చిన అహింసావాది గాంధీజీ

**- జాతిపిత బాటలో నడుద్దాం**
**- దేశ ప్రగతికి బాటలు వేద్దాం**
**- బాపూజీకి ఘన నివాళులర్పించిన ఎంపీ ప్రసాదరావు**



**చిత్తూరు అర్బన్, మేజర్ న్యూస్:** ఏ ఆయుధమూ లేకుండా కేవలం అహింసా సిద్ధాంతంతో క్రూరమైన ప్రభుత్వం మెడలు వంచవచ్చని నిరూపించిన ఏకైక మహనీయుడు మహాత్మాగాంధీ అని కొనియాడారు చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు. ప్రపంచం మెచ్చిన అహింసావాదిగా గాంధీజీ కీర్తి గడించి, ఆధునిక సమాజానికి స్ఫూర్తి ప్రదాతగా నిలిచారని ఆయన తెలియజేశారు. మహాత్మా గాంధీజీ జయంతి సందర్భంగా చిత్తూరు ఎంపీ.., జాతిపితకు ఘన నివాళులర్పించారు.గాంధీజీ వంటి మహనీయుడు రక్తమాంసాలతో ఈ భూమీ్మద నడయాడాడంటే ముందు తరాల వారికి నమ్మశక్యం కాదని ప్రఖ్యాత శాస్త్రవేత్త ఆల్బర్ట్ ఐన్‌స్టీన్ అన్న విషయాన్ని చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు గుర్తు చేశారు. కులమత విద్వేషాలు, అవినీతి, స్వార్థం పెరిగిపోతున్న ఈ కాలంలో గాంధీజీ సిద్ధాంతాలను పాటించడం తప్ప దేశ సమైక్యతకు, సమగ్రతకు, పురోభివృద్ధికి మరో మార్గం లేదన్న విషయాన్ని మనమంతా గ్రహించాలన్నారు. గాంధీజీ జయంతి నేపథ్యంలో ఆయన బోధనలను మరోసారి గుర్తుకు తెచ్చుకోవాల్సిన ఆవశ్యకత ఈనాడు మనదేశంలో ఏర్పడిందని చెప్పారు. గాంధీ బాటలో నడిస్తేనే అభివృద్ధి అన్నారు. జాతీయోద్యమంలో పాల్గొన్న ఏ నాయకుడి గురించైనా అభిప్రాయ భేదాలు ఉండవచ్చు కానీ, పార్టీలకతీతంగా, మతాలకతీతంగా భారతీయులందరూ మహాత్మాగాంధీని జాతిపితగా ఈనాటికీ గౌరవిస్తున్నారని పేర్కొన్నారు. ఏ ప్రభుత్వం అధికారంలో ఉన్నా, కరెన్సీ నోట్లపై ఆయన బొమ్మను ముద్రించి అత్యున్నత గౌరవాన్నిస్తున్నారని తెలిపారు. బాపూజీ బాటలో నడిచి, దేశ ఔన్నత్యానికి పాటుబడినప్పుడే.. మహాత్ముడికి మనమందించే ఘన నివాళి అన్నారు.

## శ్రీవారి బ్రహ్మోత్సవాల దర్భ చాప, తాడు ఊరేగింపు



**తిరుమల, మేజర్‌న్యూస్:** శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాలలో ధ్వజారోహణానికి ఉపయోగించే దర్భ చాప, తాడును టిటిడి అటవీ విభాగం కార్యాలయం నుండి బుధవారం డిఎఫ్‌వో శ్రీ శ్రీనివాసులు, సిబ్బంది ఊరేగింపుగా శ్రీవారి ఆలయానికి తీసుకొచ్చారు. అనంతరం శ్రీవారి ఆలయం రంగనాయకుల మండపంలోని శేషవాహనంపై దర్భతో తయారుచేసిన చాప, తాడును ఉంచారు. ఈ నెల 4వ తేదీ జరిగే ధ్వజారోహణంలో వీటిని ఉపయోగిస్తారు.

**ధ్వజారోహణానికి దర్భ చాప, తాడు కీలకం:** బ్రహ్మోత్సవాల ఆరంభానికి సూచికగా ధ్వజారోహణం నిర్వహిస్తారు. ఈ సందర్భంగా ధ్వజస్తంభంపైకి గరుడ పతాకం ఎగురవేసి ముక్కోటి దేవతలను బ్రహ్మోత్సవాలకు ఆహ్వానిస్తారు. రుత్వికులు వేద మంత్రాలతో దర్భ చాపను ధ్వజస్తంభం చుట్టూ చుడతారు. దర్భతో పేనిన తాడును ధ్వజస్తంభంపై వరకు చుడతారు. వీటి తయారీ కోసం టిటిడి అటవీ శాఖ 10 రోజుల ముందునుంచే కసరత్తు చేస్తుంది. దర్భలో శివ దర్భ, విష్ణు దర్భ అనే రెండు రకాలు ఉండగా, తిరుమలలో విష్ణు దర్భను ఉపయోగిస్తారు. ఇందుకోసం ఏర్పేడు మండలం చెల్లూరు గ్రామంలో విష్ణుదర్భను టిటిడి అటవీ సిబ్బంది సేకరించారు. దీన్ని తిరుమలకు తెచ్చి తక్కువ ఎండలో వారం రోజులు ఎండబెట్టి బాగా శుభ్రపరచి, చాప, తాడు తయారు చేశారు. అటవీశాఖ సిబ్బంది 22 అడుగుల పొడవు, ఏడున్నర అడుగుల వెడల్పుతో దర్భ చాప, 225 మీటర్ల పొడవు తాడు సిద్ధం చేశారు. ఈ కార్యక్రమంలో టీటీడీ రేంజ్ అధికారి రమణారెడ్డి, శ్రీనివాసులు, రామకోటి పాల్గొన్నారు.

## పారిశుద్ధ్య కార్మికుల సేవలు వెలకట్టలేనివి

**- ఎమ్మెల్యే గురజాల**

**చిత్తూరు కార్పొరేషన్, మేజర్ న్యూస్:** విజయవాడ వరదల్లో చిత్తూరు నగరపాలక సంస్థ పారిశుధ్య కార్మికుల సేవలు వెలకట్టలేనివని చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్, అన్నారు. మహాత్మా గాంధీ జయంతి పురస్కరించుకొని స్వచ్ఛతాహీ సేవ కార్యక్రమంలో భాగంగా విజయవాడ వరదల్లో సహాయక చర్యల్లో పాల్గొన్న నగరపాలక పారిశుద్ధ్య కార్మికులను బుధవారం ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ మాట్లాడుతూ.. విజయవాడ వరదల్లో సహాయ చర్యల్లో చిత్తూరు నగరపాలక సంస్థ నుంచి 70 మంది కార్మికులు, అధికారులు పాల్గొన్నారు. గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు మేమంతా కలిసి 16వ వార్డులో పారిశుద్ధ్య కార్యక్రమాలు నిర్వహించాము. కార్మికులు ఎంతో శ్రమకోర్చి తక్కువ సమయంలోనే వార్డు మొత్తాన్ని శుభ్రం చేశారు. వరదల్లో పారిశుధ్య కార్మికులు సేవలు మర్చిపోలేనివని.. వారి సేవలను గుర్తించి వారికి చిరు సత్కారం చేస్తున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ పారిశుద్ధ్య కార్మికుల సేవలను కొనియాడారు. వరదల్లో సేవలందించిన కార్మికుల అనుభవాలను అడిగి తెలుసుకున్నారు. సందర్భంగా పారిశుధ్య కార్మికులకు రెండు జతల సమదుస్తులు, మిఠాయిలు అందించి శాలువతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ విద్యాధరి, అసిస్టెంట్ కలెక్టర్ హిమవంశీ, నగర కమిషనర్ పి. నరసింహ ప్రసాద్, డిప్యూటీ మేయర్లు చంద్రశేఖర్, రాజేష్ కుమార్ రెడ్డి, ఎంహెచ్వో డా అనిల్ కుమార్ నాయక్, పలువురు కార్పొరేటర్లు, కో ఆప్షన్ సభ్యులు, మాజీ కార్పొరేటర్లు, నగరపాలక అధికారులు పాల్గొన్నారు. అంతకుముందు వీరు నగరపాలక కార్యాలయంలోని గాంధీజీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. విద్యార్థులకు ప్రశంసా పత్రాలు స్వచ్ఛతాహీ సేవా -2024 కార్యక్రమంలో భాగంగా నగరంలోని పురపాలక పాఠశాలలో విద్యార్థులకు నిర్వహించిన పోటీలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ఎమ్మెల్యే, మేయర్, కమిషనర్ చేతుల మీదుగా ప్రశంసా పత్రాలు అందించారు.



## టీటీడీ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి సహకరించండి

**-డిప్యూటీ సీఎం కు చీర్ల కిరణ్ వినతి**



**తిరుపతిబ్యూరో, మేజర్‌న్యూస్:** టీటీడీ ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడానికి మీ వంతు సహకారం అందించాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ కు టీటీడీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు చీర్ల కిరణ్ విజ్ఞప్తి చేశారు.తిరుమల శ్రీవారి దర్శనం విచ్చేసిన ఉప ముఖ్య మంత్రి ని బుధవారం కిరణ్ మర్యాదపూర్వకంగా కలిసి స్వామి వారి విగ్రహం, పుష్పగుచ్ఛంతో ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా కిరణ్ మాట్లాడుతూ.. పాదిరేడు అటవీ ప్రాంతంలో ఉద్యోగుల కోసం టీటీడీ కేటాయించిన 432 ఎకరాల ను.. ఉద్యోగులపై భారం పడకుండా టీటీడీ నిధులతో వసతి సౌకర్యానికి అనుకూలంగా ఉండేలా అభివృద్ధి చేసి ఇవ్వాలని,మూడవ విడతలో 4,000 మంది ఫ్యామిలీ పెన్షనర్లకు ఏర్పేడు వద్ద కేటాయించిన ఇంటి స్థలాలకు సంబంధించి పట్టాలు మంజూరు చేసి,రిజిస్ట్రేషన్లు జరిపించాలని కోరారు.అలాగే క్యాష్ లెస్ ట్రీట్మెంట్ స్కీం నందు ఉన్న సీలింగ్ లిమిట్ను మూడు లక్షల నుంచి ఐదు లక్షల వరకు పెంచాలని,ఉద్యోగుల రెఫరల్ లెటర్ పై నెలకు పదిమందికి 300 రూపాయల టికెట్లను మంజూరు చేయాలని,ప్రస్తుతం టిటిడిలో ఖాళీగా ఉన్న అన్ని పోస్టులను భర్తీ చేయాలని,కళ్యాణ కట్ట, ట్రాన్స్పోర్ట్,గార్డెన్,హెల్త్, ఫారెస్ట్,క్యాంటీన్, ఇంజనీరింగ్,ఎడ్యుకేషన్ డిపార్ట్మెంట్లలో ఉన్నటువంటి ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని తెలిపారు.అదేవిధంగా టిటిడి ఉద్యోగ సంఘం ఎన్నికలునిర్వహించాలని ,సర్వీస్ రూల్స్ 1060 ను సవరణ చేసి తమకు న్యాయం చేయాలని కిరణ్ ఉపముఖ్యమంత్రి కి విజ్ఞప్తి చేశారు.

## సమాజ సేవలో ఎంజీఎం యాజమాన్యం

**- ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి**



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** గాంధీ జయంతి సందర్భంగా బుధవారం శ్రీకాళహస్తి గాంధీ వీధిలో ఎంజీఎం హాస్పిటల్స్ వారి ఉచిత వైద్య శిబిరంలో ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి పాల్గొని ప్రజల యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి మాట్లాడుతూ శ్రీకాళహస్తి లో ఎన్నో ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించి ఇప్పుడు గాంధీ వీధిలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించినందుకు ఎంజీఎం హాస్పిటల్స్ డైరెక్టర్ గుడ్లూరు మయూర్‌కి ధన్యవాదములు తెలిపారు. రాబోయే కాలంలో సుకబ్రహ్మాశ్రమంలో ప్రతీ మూడు నెలలకు ఒక సారి ఇలాంటి వైద్య శిబిరాలు నిర్వహించాలని కోరారు. ఎంజీఎం హాస్పిటల్స్ డైరెక్టర్ గుడ్లూరు మయూర్ మాట్లాడుతూ ఎమ్మెల్యే చెప్పినట్లుగా తప్పక రాబోయే కాలంలో మరిన్ని ఉచిత వైద్య శిబిరాలు నిర్వహిస్తామని ఎంజీఎం హాస్పిటల్స్ లో అన్నిరకాల వైద్య సేవలు 24 గంటలు ఎన్టీఆర్ వైద్య సేవ ద్వారా ఉచితంగా చూస్తారని డాక్టర్ లు అందుబాటులో ఉంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో చెంచయ్య నాయుడు. కాసరం రమేష్. విజయకుమార్. గాంధీ వీధి యువకులు. హాస్పిటల్స్ సిబ్బంది పాల్గొన్నారు.

## వృద్ధుడికి పింఛన్ పంపిణీ చేసిన శివయ్య నాయుడు



**రేణిగుంట, మేజర్ న్యూస్:** అనారోగ్యంతో బాధపడుతూ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న సుబ్రహ్మణ్యం ఆచార్య అనే వృద్ధుడికి బుధవారం తిరుపతి రుయా ఆసుపత్రిలో రేణిగుంట 157 బూత్ ఇంచార్జ్ శివయ్య నాయుడు చేతుల మీదుగా పింఛన్ పంపిణీ చేశారు. సందర్భంగా శివయ్య నాయుడు మాట్లాడుతూ శ్రీకాళహస్తి నియోజకవర్గం ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి సూచనలతో వృద్ధులకు వికలాంగులకు ప్రతి నెల ఒకటి తారిఖన లేదు 2 తారీకు లోపల కచ్చితంగా పింఛన్ పంపిణీ చేయలని తెలిపారు.

## గొట్టిప్రోలులో స్వచ్ఛతాహీ సేవా కార్యక్రమం



**నాయుడుపేట, మేజర్ న్యూస్:** బుధవారం మండలంలోని గొట్టిప్రోలు పంచాయతీలో మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా గొట్టిప్రోలు ఎంపీటీసీ సభ్యులు పల్లమాల రామిరెడ్డి, సర్పంచ్ పరస వెంకటరమణయ్యల ఆధ్వర్యంలో స్వచ్ఛత హి సేవా కార్యక్రమం నిర్వహించారు. తొలుత చెత్త నుండి సంపద తయారీ కేంద్రాన్ని పునః ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. గ్రామపంచాయతీ ప్రజలుపరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. తడి చెత్త, పొడి చెత్త వేరు చేసి పారిశుద్ధ్య కార్మికులకు అందించి,స్వచ్ఛత హి సేవా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం ఉత్తమ పారిశుధ్య సేవలందిస్తున్న పారిశుద్ధ్య కార్మికులైన సంచి రమణయ్య పైడి వెంకటేశ్వర్లకు శాలువాలు కప్పి, ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి మాల్యాద్రి, తెలుగుదేశం పార్టీ నాయకులు వేణుగోపాల్ రెడ్డి, పలువురు నాయకులు పాల్గొన్నారు.

## మహాత్మా గాంధీజీకి నివాళి



**కార్వేటినగరం, మేజర్‌న్యూస్:** మహాత్మా గాంధీజీ ఆశయ సాధనకు మనమందరం కృషి చేసినప్పుడే ఆయనకు నిజమైన నివాళి అర్పించిన ట్లు అవుతుంది అని ఎంపీపీ లతా బాలాజీ పేర్కొన్నారు. ఆయన బుధవారం జాతిపిత మహాత్మా గాంధీ జయంతి వేడుకలను మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయం ఆవరణలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గాంధీజీ సేవలను ఆమె కొనియాడారు. మహాత్మా గాంధీజీ ఆశయ సాధనకు మనమందరం కృషి చేద్దామని పిలుపునిచ్చారు. అనంతరం పిల్లల ఆటవిడుపు కోసం ఏర్పాటు చేసిన ఊయలలను ప్రారంభించి అందుకు సహకరించిన దాత శ్రీపురం సీతారామయ్యను సన్మానించారు. అదేవిధంగా స్వచ్ఛతాహి సేవా కార్యక్రమంలో భాగంగా ఉద్యానవన పరిసర ప్రాంతాలను అధికారులు, నాయకులతో శుభ్రం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో లక్ష్మీపతి, స్థానిక సర్పంచ్ ధనంజయ వర్మ, మండల కోఆప్షన్ సభ్యులు ప్రభాకర్ రెడ్డి, కార్యాలయ సిబ్బంది. పంచాయతీ కార్యదర్శి మణి తదితరులు పాల్గొన్నారు.

## బిజెవైఎం ఆధ్వర్యంలో గాంధీ జయంతి



**గూడూరు, మేజర్‌న్యూస్:** గాంధీ జయంతి సందర్భంగా బిజెవైఎం ఆద్వర్యంలో స్వచ్ఛ భారత్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బిజెపి జిల్లా కోర్ కమిటీ సభ్యులు ఆరణి విజయభాస్కర్ రెడ్డి , బీజేవైఎం రాష్ట్ర అధికార ప్రతినిధి గిద్దలూరు మనోజ్ కుమార్గ్ పాల్గొన్నారు. గాంధీ బొమ్మ సెంటర్ వద్ద స్వచ్ఛభారత్ కార్యక్రమం నిర్వహించి విగ్రహానికి పూలమాలవేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా బిజెపి జిల్లా కోర్ కమిటీ మెంబర్ విజయభాస్కర్ రెడ్డి మాట్లాడుతూ ఆయన జయంతి సందర్భంగా స్వచ్ఛభారత్ కార్యక్రమం నిర్వహిస్తూ దేశవ్యాప్తంగా అందులో భాగంగా గూడూరు పట్టణంలో కూడా నిర్వహించడం చాలా అభినందనీయమన్నారు, భారతీయ జనతా యువ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి గిద్దలూరు మనోజ్ కుమార్ మాట్లాడుతూ ఆయన ఆశయాలను ప్రతి ఒక్కరూ పాటించి ముందుకు నడవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర కన్వీనర్ గాలి ప్రకాష్ నాయుడు బిజెపి యువమోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి కిరణ్ కుమార్ రెడ్డి బిజెపి కిసాన్ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి అభిలాష్ రెడ్డి నగర కార్యదర్శి బీజేవైఎం శివ శంకర్ కిరణ్, నవీన్, ప్రదీప్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# గాంధీ ఆశయ సాధన కోసం కృషి చేద్దాం

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్:** మహాత్మ గాంధీ కలలు కన్నా గ్రామ స్వరాజ్యం సాధన కోసం కృషి చేద్దామని టిడిపి తిరుపతి పార్లమెంట్ అధ్యక్షులు నరసింహ యాదవ్ పిలుపునిచ్చారు. జాతిపిత మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా రేణిగుంట రోడ్డు లోని టిడిపి పార్లమెంటు కార్యాలయం బుధవారం ఆయన చిత్రపటానికి పూలమాలు వేసి ఘన నివాళులర్పించారు. జాతిపిత కలలు కన్న గ్రామ స్వరాజ్యం కోసం మనమందరం ప్రతి గ్రామ పట్టణంలో స్వచ్ఛతాహి కార్యక్రమాన్ని చేపట్టాలని కోరారు. కమిషనర్ ఆధ్వర్యంలో గత నెల 17 నుంచి అక్టోబర్ రెండు వరకు నగరంలో వివిధ రకాల సేవా కార్యక్రమాలు నిర్వహించి నగర పరిశుభ్రతను పటిష్ట పరిచారన్నారు. ఈ సందర్భంగా వారిని అభినందిస్తూ తమ వంతుగా ప్రజలు తమ పరిసర ప్రాంతాలన్నీ కూడా శుభ్రంగా ఉంచుకోవాలని, ద్వారా వ్యాధులు భార్యని పడకుండా రక్షణ కలుగుతుందని తెలిపారు. నగర పరిశుభ్రతను అభివృద్ధిని గుర్తించి రాష్ట్రపతి అవార్డు మళ్లీ తిరిగి పొందాలని అభిప్రాయం వ్యక్తం చేశారు. సేవా కార్యక్రమాల్లో యువత ముందుండి విద్యార్థులు తమవంతుగా వ్యవహరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్లమెంట్ కార్యాలయం కార్యదర్శి చేజర్ల మనోహరాచారి, జిల్లా కార్యదర్శి అమ్మగుంట యశ్వంత్ రెడ్డి, చింతా





చెంగయ్య, బాలాజీ సురేష్ పాల్గొన్నారు.

**జాతిపితకు బిజెపి నివాళి...**

దేశం కోసం ప్రాణాలు అర్పించిన జాతిపిత మహాత్మా గాంధీ మహెూన్నతమైన వ్యక్తి అని బిజెపి సీనియర్ నాయకులు గుండాల గోపీనాథ్ రెడ్డి కొనియాడారు. మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా ఈస్ట్ పోలీస్ స్టేషన్ వద్దనున్న గాంధీ విగ్రహానికి బిజెపి నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా గుండాల గోపీనాథ్ రెడ్డి మాట్లాడుతూ కొందరు ధర్మం కోసం భూమి పైన జన్మిస్తే మరికొందరు దేశం కోసం భూమి పైన జన్మిస్తారని అలాంటి కారణజన్ముల్లో మహాత్మా గాంధీ ఒకరిని గుర్తు చేశారు. ఆయన జీవితాన్ని పూర్తిగా దేశం కోసమే అంకితం చేశారని, స్వతంత్రం కోసం పర్యటించి ప్రజలను చైతన్యం చేసి బ్రిటిష్ వారిని తరిమి కొట్టి దేశ ప్రజలకు స్వేచ్ఛ వాయువులను ప్రసాదించారన్నారు. అలాంటి మహనీయుని స్మరించుకోవడం ప్రతి భారతీయుడు బాధ్యత అని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు చంద్రబాబు యాదవ్, టి సుబ్రహ్మణ్యం రెడ్డి, వి కళ్యాణి, విక్రమ్ స్వామి, సుధాకర్, వాసు, టిడిపి నాయకులు చిత్రపు హనుమంతరావు, కళాకారుడు కస్పా పద్మనాభన్ పాల్గొన్నారు.

# విభజించి పాలించే బిజెపి ఎత్తులు తిప్పి కొట్టాలి

**- బిజెపి పాలన తీరుపై కళ్లకు నల్ల రిబ్బన్లు కట్టుకొని కాంగ్రెస్ పార్టీ శ్రేణులు నిరసన**



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** కేంద్రంలో బిజెపి ప్రభుత్వం ప్రజలను విభజించి పాలిస్తూన్న మోడీ ఎత్తుగడలను ప్రజలు తిప్పి కొట్టాలని కాంగ్రెస్ నేతలు ధ్వజమెత్తారు. నగర అధ్యక్షులు గౌడపేరు చిట్టిబాబు ఆధ్వర్యంలో గాంధీ జయంతిని పురస్కరించుకుని ఆర్టీసీ బస్టాండ్ వద్ద వున్న జాతిపిత మహాత్మా గాంధీ విగ్రహం వద్ద బుధవారం బిజెపి పాలన తీరుపై కళ్లకు నల్ల రిబ్బన్లు కట్టుకొని నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బాల గురవం బాబు మాట్లాడుతూ దేశంలో బిజెపి అధికార దాహంతో మతోన్మాద దుశ్చర్యలకు పాల్పడుతోందని ఆరోపించారు. కేవలం అధికారం కోసం ఇంతటి దారుణాలకు పాల్పడటాన్ని ఎప్పుడు చూడలేదని ఆవేదన వ్యక్తం చేశారు. దేశ ప్రజల సమస్యల పరిష్కారం కన్నా తాము అధికా రంలో ఉండటమే లక్ష్యంగా ఆ పార్టీ ముందుకు సాగుతోందని మండి పడ్డారు. రానున్న కాలంలో బిజెపికి సరైన గుణపాఠం నేర్పుతార న్నారు. కాంగ్రెస్ నగర అధ్యక్షులు గౌడపేరు చిట్టిబాబు మాట్లాడుతూ నేడు దేశంలో మహాత్మా గాంధీ కలలు కన్నా పాలన కనుమరుగైం దన్నారు. అధికారంలోకి వచ్చినప్పటి నుంచి మోదీ నాయకత్వంలో బిజెపి అనుసరిస్తున్న విభజించి పాలించే విధానం దేశాన్ని పతనం వైపు నడిపిస్తోందని మండిపడ్డారు. అంతకుముందు గాంధీజీ జయంతిని పురస్కరించుకొని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి ఆయన సేవలను గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు కంభంపాటి మురళీకృష్ణ, సుప్రజా, బోయన నరేంద్రబాబు, ఐరాల లోకేశ్వర్ రెడ్డి, నాని, పార్థసారధి రెడ్డి, బయలు గోపి గౌడ్, చిరంజీవి, నన్నే ఖాన్, కలిగిరి పవన్ కుమార్, మురళి పాల్గొన్నారు.

## వినియోగదారులకు అత్యుత్తమ సేవలే లక్ష్యం



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్:** గాంధీ ఆశ యాలకు అనుగుణంగా సేవే పరమావధిగా భావించి, విద్యుత్ ఉద్యోగులు వినియోగదారులకు మెరుగైన సేవలం దించాలని ఎపిఎస్పిడిసిఎల్ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ కె.సంతోష రావు కోరారు. ఏపీఎస్పీడీసీఎల్ కార్యాలయంలో బుధవారం మహాత్మా గాంధీ జయంతి ఘనంగా నిర్వహించి గాంధీ అహింసా మార్గంలోనే అనేక ఉద్యమాలను చేపట్టి, వాటిని విజయవంతం చేశారని తెలిపారు. ఉద్యమాల్లో గాంధీజీ అవలంభించిన మానవతావాదం, అహింస, శాంతి సిద్ధాంతాల గురించి ప్రతి ఒక్కరూ తెలుసుకోవాల్సిన అవసరం వుందన్నారు. భారతదేశంలో మాత్రమే కాకుండా ప్రపంచంలోని ఇతర దేశాలు కూడా గాంధీజీ సిద్ధాంతాలను అనుసరించడం గొప్ప విషయమని వివరించారు. నేటి సమాజంలో యువత గాంధేయ మార్గాన్ని అనుసరిస్తూ సమాజాభివృద్ధికి తమవంతు సహకారాన్ని అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు (ఎఫ్ఎపి) పి. అయుబ్ ఖాన్, వై. లక్ష్మీనరసయ్య, చీఫ్ జనరల్ మేనేజర్లు జె. రమణా దేవి, డి.ఎస్. వరకుమార్, కె. ఆర్. ఎస్. ధర్మజ్ఞాని, కె. ఆదిశేషయ్య, పి.హెచ్. జానకిరామ్, జనరల్ మేనేజర్లు వై. వెంకటరాజు, సి. ప్రసాద్, పి.మురళి, సిబ్బంది పాల్గొన్నారు.

## రోగులకు బ్రెడ్డు, పండ్లు పంపిణీ

**పెద్దపంజాణి, మేజర్‌న్యూస్:** గాంధీ జయంతి సందర్భంగా బుధవారం పెద్దపంజాణి ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో బీజేపీ మండల నాయకుల ఆధ్వర్యంలో రోగులకు బ్రెడ్, పండ్లు పంపిణీ చేశారు. అక్టోబర్ 2వ తేదీ గాంధీ జయంతి సందర్భంగా భారతీయ జనతా పార్టీ మండల ప్రధాన కార్యదర్శి గడిదేశి వెంకటరమణ ఆధ్వర్యంలో రోగులకు , బ్రెడ్ ,అరటి మరియు ఆపిల్ పండ్లు రోగులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ నక్క రామచంద్రయ్య, జిల్లా ఓబీసీ మోర్చా కోశాధికారి సొన్నేపల్లి శ్రీనివాస్ యాదవ్, కిసాన్ మోర్చా జిల్లా మార్కెట్ యార్డ్ సెల్ కన్వీనర్ పగడాల ప్రభాకర్, జిల్లా కిసాన్ మోర్చా ఉపాధ్యక్షులు వెంకట్రామి రెడ్డి, మండల ఓబీసీ మోర్చా అధ్యక్షులు పాండురంగ చారి, మండల స్వచ్ఛభారత అధ్యక్షులు బాలసుబ్రమణ్యం, సుబ్బన్న, శివయ్య, గడ్డూరు చిన్నవెంకటరమణ, చిన్నారి కుంట మునస్వామి, మద్దలకుంట గ్రామానికి చెందిన చెన్నకేశవులు తదితరులు పాల్గొన్నారు.



## గాంధీ అడుగుజాడలలో ముందుకు పోవాలి

**- వడ్ల తాంగల్ బాలాజీ ప్రసాద్ రెడ్డి**



**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:** మహాత్మాగాంధీ 155 వ జయంతి సందర్భంగా శ్రీకాళహస్తి నియోజక వర్గం టీఎంవీకండ్రిగ గ్రామంలో ఏపీ బీసీ సంఘం రాష్ట్ర అధ్యక్షులు వడ్లతాంగల్ బాలాజీ ప్రసాద్ అధ్వర్యంలో ఘనంగా నివాళ్లు అర్పిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతిఒక్కరూ అహింస మార్గని ఎంచుకుని గాంధీ అడుగుజాడల్లో నడవాలని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మబ్బురామిరెడ్డి, శీను,మోహనరెడ్డి, రమేష్, వీరయ్య. బిసి నాయకులు పాల్గొన్నారు.

## శిథిలావాస్థకు చేరువలో మేనకూరు బ్రిడ్జ్



**నాయుడుపేట, మేజర్‌న్యూస్:** ప్రమాదన్ని తలపిస్తున్న మేనకూరు బ్రిడ్జ్ ఈ బ్రిడ్జి గుండా నిత్యం వందల సంఖ్యలో వాహనాలు రద్దీగా ఉంటుంది. తిరుపతి జిల్లా నాయుడుపేట నుండి వెంకటగిరి కి వెళ్లే మార్గమధ్యలో మేనకూరు వద్ద ఉన్న బ్రిడ్జి ప్రమాద ఘంటికలు మోగిస్తుంది. ఈ మార్గం గుండా మేనకూరు సెజ్‌లో ఉన్న అనేక కంపెనీల కు రాకపోకలు జరగాలి. ఈ బ్రిడ్జి అవతల ఉన్న అనేక గ్రామాలకు వెళ్లాలంటే ఈ బ్రిడ్జి ఒకటే మార్గం. ఈ బ్రిడ్జిని ఆర్‌అండ్‌బి అధికారులు క్షుణ్ణంగా పరిశీలించి ప్రయాణ సమయంలో ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని ప్రయాణికులు కోరుకుంటున్నారు.

## మహాత్మ గాంధీకి నివాళులు



**నాయుడుపేట, మేజర్‌న్యూస్:** గాంధీ మహాత్మునికి నివాళులర్పించిన ఎంపీపీ కురుగుండ ధనలక్ష్మి జాతీయ అహింసావాది మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా బుధవారం ఎంపీడీవో కార్యాలయంలో ఆయన చిత్రపటానికి ఎంపీపీ కురుగొండ ధనలక్ష్మి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. అహింసా పద్ధతిలో స్వాతంత్ర్య పోరాటం చేసి బ్రిటిష్ పాలనకు చరమ గీతం పాడి మనకు స్వాతంత్ర్యాన్ని తెచ్చి పెట్టిన మహాత్ముని స్మరించుకోవడం అందరి బాధ్యత అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నాయుడుపేట ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## గాంధీ జయంతి వేడుకలో పాల్గొన్న కోట వినుత



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** మహాత్మ గాంధీజీ జయంతి సందర్భంగా శ్రీకాళహస్తి నియోజక వర్గం ఇంచార్జి వినుత కోటా ఆధ్వర్యంలో మహాత్మ గాంధీ చిత్రపటానికి నివాళులు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు జనసైనికులు పాల్గొన్నారు.

## దసరా ఏర్పాట్లును పరిశీలిన



**చౌడేపల్లి, మేజర్‌న్యూస్:** ప్రముఖ పుణ్యక్షేత్రం బోయకొండ గంగమ్మ దేవస్థానంలో దసరా నవరాత్రుల సందర్భంగా ఏర్పాట్లను తెలుగుదేశం పార్టి మండలాధ్యక్షులు గువ్వల రమేష్ రెడ్డి పరివేక్షించారు. దసరా సందర్భంగా పుంగ నూరు నియోజక వర్గ ఇంచార్జ్ చల్లా రామచంద్రా రెడ్డి పట్టువస్త్రాలు సమర్పించనున్ననేపత్యంలో ఏర్పాట్లను పరివేక్షించారు. అనంతరం అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వాహణాధికారి ఏకాంబరం, నాయకులు సుబ్బు,ఆవుల పవన్ కుమార్, మణిసింగ్, అర్జున్ తదితరులు పాల్గొన్నారు.

## చౌడేపల్లిలో ఘనంగా గాంధీ జయంతి



**చౌడేపల్లి, మేజర్ న్యూస్:** మండల కేంద్రమైన చౌడేపల్లిలో ఆర్యవైశ్య సంఘసభ్యులచే గాంధి వీధిలో గల గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి,కేక్ కట్ చేశారు. అనంతరం పిల్లలకు చాకెట్లు పంచిపెట్టారు. ఈ సందర్భంగా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు కృష్ణమూర్తి మాట్లాడుతూ గాంధీ గొప్పతనం గురించి తెలియజేశారు.

## కార్వేటి నగరం ఎక్సైజ్ ఎస్సైగా మోసెస్



**కార్వేటినగరం, మేజర్‌న్యూస్:** కార్వేటినగరం ఎక్సైజ్ ఎస్ ఐ మోసెస్ బుధవారం బాధ్యతలు చేపట్టారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో నాటు సారా తయారు చేసే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు. ఇతన్ని సిబ్బంది ఘనంగా సన్మానించారు.

# నేటి నుండి శ్రీ శక్తి పీఠంలో శ్రీ దశ మహా విద్యా దివ్యోత్సవాలు

## - శ్రీ శక్తి పీఠం కో-ఆర్డినేటర్ సుధామయి



**తిరుపతి ప్రెస్‌క్లబ్, మేజర్‌న్యూస్:** తిరుపతి సమీపంలోని రాయల చెరువు వద్ద స్థాపించిన శ్రీ శక్తి పీఠం మహాక్షేత్రంలో మంత్ర మహేశ్వరి శ్రీ శక్తి పీఠాధీశ్వరి మాతృశ్రీ రమ్యానంద భారతి స్వామిని ఆధ్వర్యంలో దసరా పర్వదినాన్ని పురస్కరించుకుని ఈనెల 3వ తేదీ గురువారం నుండి 12వ తేదీ వరకు శ్రీ దశ మహా విద్య దినోత్సవాలు నిర్వహిస్తున్నామని శ్రీ శక్తి పీఠం కో-ఆర్డినేటర్ సుధామయి తెలిపారు. బుధవారం స్థానిక ప్రెస్ క్లబ్ లో జరిగిన మీడియా సమావేశంలో శక్తిపీఠం కు చెందిన శక్తి సేనలు శ్రీ జ్యోతి,వాణి లతో కలిసి ఆమె మాట్లాడుతూ జగన్మాత తన భక్తుల్ని కాపాడటం కోసం దశ మహా విద్య దేవతల రూపాలు తీసుకుని రాక్షస సంహారం చేసిన రోజుని మనం అందరూ దసరాగా ఘనంగా జరుపుకుంటున్నామని అన్నారు. అటువంటి దశ మహా విద్యా దేవత అలంకారములను భారతదేశంలో చేసుకునే ఏకైక క్షేత్రం శ్రీ శక్తి పీఠం అని పేర్కొన్నారు. దివ్య ఉత్సవాలలో భాగంగా ప్రతిరోజు ఉదయం 7 గంటల నుంచి శ్రీ మరకత శక్తికాళి దేవికి ప్రాతఃకాల అభిషేకం,పూజ,శక్తి కాళీ దేవి హెూమం, స్త్రీ మూర్తులకు సువాసిని పూజ జరుగుతుందని,అలాగే సాయంకాలం 5 గంటల నుండి శ్రీ మరకత శక్తి కాళీ దేవికి ఆనాటి ప్రత్యేక అవతార సేవ, విశిష్ట పూజ,దర్బారు సేవ జరుగుతుందని వివరించారు. అదేవిధంగా ఈనెల 9వ తేదీ మూలా నక్షత్రం రోజున విద్యార్థులకు వ్యాసరచన మరియు చిత్రలేఖన పోటీలు నిర్వహిస్తున్నామని, కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులకు బహుమతులతో పాటు ప్రశంసా పత్రాలు అందజేయడం జరుగుతుందని తెలిపారు. కావున దేవి అనుగ్రహంతో ప్రతికూల పరిస్థితులను నిర్మూలించి,సంపూర్ణ ఆయురారోగ్య, అష్టైశ్వర్యాలను,కామ్యసిద్ధిని కలిగించడం కోసం..ఏర్పాటు చేస్తున్న ఈ మహత్తర కార్యక్రమంలో పాల్గొని భక్తులందరూ గురువుల, దేవతల అనుగ్రహాన్ని పొందగలరని ఆమె కోరారు.

## గాంధీ చిత్రపటానికి పూజలు



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** జాతిపిత మహాత్మా గాంధీ జన్మదినం పురస్కరించుకొని శ్రీకాళహస్తి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ నాయకులు డాక్టర్. ఎస్. బత్తెయ్య నాయుడు ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ ఆఫీసు నందు గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని గాంధీ కలలుగన్న సమాజాన్ని నిర్మించడంలో నెహ్రూ ప్రధానమంత్రిగా పునాదులు వేసి దేశాన్ని ముందుకు నడిపించారు, అదేవిధంగా ఇందిరా గాంధీ నెహ్రూ చేసిన కృషితో దేశంలో అభివృద్ధి చెందిన సంపదను సామాన్య ప్రజా అనికానికి రాజ్యాంగాన్ని సవరించారని భూసంస్కారాలను చేపట్టి, బ్యాంకులను జాతీయం చేసి ,ఇల్లు లేని దళిత, పేద ,బడుగు, బలహీన వర్గాలకు ఆర్థిక సోమతను పెంపొందించి, రాజీవ్ గాంధీ ఆశించిన 21వ శతాబ్దం నిరసించి పోయిందని ఈరోజు బిజెపి ప్రభుత్వం మహాత్మా గాంధీ నుంచి రాజీవ్ గాంధీ వరకు వారిని విస్మరించి రాహుల్ గాంధీ నాయకత్వంలో ఉన్న కాంగ్రెస్ పార్టీని మనుగడలేకుండా చేయాలని ఈడిని ,ఇన్కమ్ టాక్స్ అనేక రకాలుగా వాడి వారి ఆర్థికంగా దెబ్బతీస్తున్నారని, బిజెపి ప్రభుత్వం సామాన్య ప్రజలను విస్మరించి కార్పొరేట్ సంస్థలకు దారాదత్తం చేస్తున్నారని బిజెపి ప్రభుత్వాన్ని డాక్టర్. ఎస్ బత్తెయ్య నాయుడు విస్మరించారు. ఈ కార్యక్రమంలోబీ వెంకట ముని. గోపి. మోహన్. నాగూర్. శివయ్య. బాణమ్మ, వానమ్మ, చిరంజీవి. ఆర్ముగం. భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## మహాత్మా గాంధీకి వినూత్నంగా నివాళులు అర్పించిన కెడిసీ విద్యార్థులు



**కుప్పం, మేజర్ న్యూస్:** అక్టోబర్ 2న గాంధీ జయంతిని పురస్కరించుకొని కుప్పం డిగ్రీ కళాశాల విద్యార్థులు పలు సామాజిక సేవ కార్యక్రమాలు నిర్వహించి, వినూత్నంగా నివాళులు అర్పించారు. పలువురు విద్యార్థులు దినపత్రికలను ఉపయోగించి సంచులను తయారు చేసి కుప్పం పట్టణంలోని పండ్లు, కూరగాయలు పంచి పెట్టి ప్లాస్టిక్ ను నిషేధించవల్సిన, ప్రత్యామ్నాయ పద్ధతులను అవలంభించాల్సిన ఆవశ్యకతను వారికీ వివరించారు. పెద్ద బంగారునత్తం పంచాయతీ గ్రామ పరిధిలో ప్లాస్టిక్ వాడకానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రాంగణంలో రోడ్డు పక్కన పలు చెట్లను నాటారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులకు కళాశాల వైస్ చైర్మన్ సాగర్ రాజు, ప్రిన్సిపల్ సుధారాణి మరియు అధ్యాపకులు అభినందించారు.

## ఘనంగా గాంధీజీ జయంతి వేడుకలు

**తొట్టంబేడు, మేజర్ న్యూస్:** మహాత్మాగాంధీ 155వ జయంతి వేడుకలు మండలంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో గాంధీజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. భారత స్వాతంత్ర్యం కోసం ఆయన చేసిన సేవలు ఈ సందర్భంగా స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీ సీనియర్ నాయకులు ఉన్నం. వాసుదేవ నాయుడు, ఈవో పీఆర్డీ తరుణాక్ష రెడ్డి, జూనియర్ అసిస్టెంట్ మునిరత్నం సిబ్బంది పాల్గొన్నారు. కాగా తహసీల్దారు కార్యాలయంలో జరిగిన గాంధీజీ జయంతి వేడుకలల్లో సర్వేర్వరు హరి, సీనియరు అసిస్టెంటు నారాయణ, సురేష్, రెవిన్యూ ఉద్యోగులు పాల్గొన్నారు. మండల వనరులు కేంద్రంలో కూడా గాంధీజీ జయంతి వేడుకలు నిర్వహించారు. ఇక తొట్టంబేడు మండలంలో పలుచోట్ల గాంధీజీ జయంతి వేడుకలు నిర్వహించి ఆయనకు నివాళులు అర్పించారు.



## కుంబాభిషేక వేడుకలు ప్రారంభం



**పెల్లకూరు, మేజర్‌న్యూస్:** మండలంలోని చెంబేడు గ్రామం నందు నూతనంగా నిర్మించిన శ్రీ సీతారామాలయ విగ్రహ ప్రతిష్ట కుంబాబిషేక పూజలు బుధవారం ప్రారంభమాయ్యాయి. బుధవారం నుండి శనివారం వరకు జరుగనున్నట్లు ఆయల పెద్దలు తెలిపారు. బుధవారం నుండి శనివారం వరకు జరుగుతున్న కార్యక్రమంలో భాగంగా బుధవారం గణపతి పూజ, పుణ్యహావచనం, వాస్తు మండల పూజ, వాస్తు హెూమం,వాస్తు ప్రవేశ బలి వంటి పలు రకములైన కార్యక్రమాలు జరుగునున్నట్లు ఆలయ పెద్దలు నిశ్చయించి ఉన్నారు. శనివారం నాడు ఉదయం 8:00 గంటల నుండి 9:00 గంటల లోపు తులా లగ్నం నందు మహాకుంబాబిషేకం జరుగుతుందని ఆలయ కమిటీ వారు తెలియచేసారు. అదేవిదంగా ఈ కార్యక్రమంలో తిరుమల తిరుపతి దేవస్థానం వారిచే హరికథ కాలక్షేపం వంటి కార్యక్రమాలు జరుగుతుందని తెలియచేసారు. ఇలాంటి మహెూత్సవ కార్యక్రమానికి భక్తులు అందరు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆలయ కమిటీ పిలుపునిచ్చారు.

# శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాలకు భక్తుల భద్రతే ప్రధాన ధ్యేయం

**డీఐజీ షేముషి బాజ్ పాయ్**
**5145 మంది పోలీసులతో కట్టుదిట్టమైన బందోబస్తు**



**తిరుమల, మేజర్‌న్యూస్:**

అనంతపురం రేంజ్ డీఐజీ షేముషి బాజ్‌పాయ్ మాట్లాడుతూ అందరూ కలిసికట్టుగా పనిచేసి, భక్తులకు సులభంగా శ్రీవారి దర్శన భాగ్యం కలిగిస్తూ మెరుగైన సేవలు అందించాలన్నారు. పోలీసులు అంటేనే క్రమశిక్షణకు మారు పేరు. కావున పరమ పవిత్రమైన తిరుమలలో విధులు నిర్వర్తించేటప్పుడు నిబంధనలను అనుసరిస్తూ, అన్ని రకాల జాగ్రత్తలు వహించి, పోలీసుల వలన ఎలాంటి తప్పులు జరగకుండా భక్తులకు మెరుగైన సేవలు అందించాలని పోలీస్ అధికారులకు దిశా నిర్దేశం చేశారు.తిరుపతి జిల్లా ఎస్పీ సుబ్బరాయుడు మాట్లాడుతూ తిరుమల శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాలలో పోలీస్ పాత్ర చాలా కీలకం..అనునిత్యం సమయ స్ఫూర్తితో వ్యవహరించి, క్రమశిక్షణతో విధులు నిర్వర్తించి, భక్తులకు మెరుగైన సేవలు అందించి, ఉత్సవాలను విజయవంతం చేయాలని పోలీసు అధికారులకు పిలుపునిచ్చారు.దసరా సెలవుల కారణంగా బ్రహ్మోత్సవాలకు అశేషంగా భక్తులు హాజరయ్యే అవకాశం ఉన్నందున పోలీస్ అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉంటూ కట్టుదిట్టంగా బందోబస్తు విధులను నిర్వర్తించాలన్నారు.శ్రీవారి బ్రహ్మోత్సవాలు ముగిసే వరకు రెండు ఘాట్ రోడ్లు, తిరుమల పరిసర ప్రాంతాలన్నింటిని గ్రేహౌండ్స్, బాంబు స్క్వాడ్, డాగ్ స్క్వాడ్, స్పెషల్ పార్టీ పోలీసులతో ముమ్మరంగా తనిఖీలు చేసి, జల్లెడ పడుతున్నారు. ఆక్టోపస్ సిబ్బంది కూడా తిరుమలలో ప్రత్యేక నిఘా తో పనిచేస్తుందన్నారు.

తిరుమలలోని నాలుగు మాడవీధుల్లో శ్రీవారి బ్రహ్మోత్సవాలను వీక్షించేందుకు గ్యాలరీలలో చేరుకున్న భక్తులు తోపులాటలు జరగకుండా తగు జాగ్రత్తలు వహించాలి. ఎంట్రీ, ఎగ్జిట్ పాయింట్ల వద్ద రోప్ పార్టీ పోలీసులను నియమించి పటిష్ట చర్యలు తిసుకుంటామన్నారు. గరుడ సేవ రోజున టిటిడి నిర్ధేశించిన సమయానికి భక్తులను గ్యాలరీలలోకి అనుమతిస్తామన్నారు. తిరుమల మొత్తం 2700 సీసీ కెమెరాలతో గట్టి నిఘా ఉండి. వీటిని ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ రూమ్ ద్వారా పోలీసులు నిరంతరం పర్యవేక్షించి, ఎప్పటికప్పుడు క్షేత్ర స్థాయిలో సిబ్బందిని అప్రమత్తం చేస్తారు. ఎక్కడైనా రద్దీ పెరిగినా కూడా ఆ ప్రాంతాలను అప్పటికప్పుడే గుర్తించి తగు చర్యలు చేపడతామన్నారు. భక్తులు చిన్న పిల్లలకు, వయోవృద్ధులకు జియో-ట్యాగింగ్ తప్పనిసరిగా కట్టుకోవాలన్నారు. తద్వారా ఒకవేళ వారు తప్పిపోతే వారిని సులభంగా గుర్తించే అవకాశం ఉంటుందన్నారు. దయచేసి భక్తులు జియో ట్యాగింగ్ సేవలను సద్వినియోగ పరుచుకోవాలని భక్తులకు మనవి చేశారు.శ్రీవారి బ్రహ్మోత్సవాల్లో నేరాలను నియంత్రించేందుకు క్రైమ్ పార్టీ పోలీసులను నియమించామని, ఇప్పటికే చైన్ స్నాచింగ్, జేబ్ ఓపెనింగ్, బ్యాగ్ లిఫ్టింగ్ లాంటి నేరప్రదేశాలను గుర్తించారని, అక్కడ వేలిముద్రలు, వ్యక్తి యొక్క మొహాన్ని గుర్తించేలా అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగిస్తామన్నారు. పాత నేరస్తులను గుర్తించ గలిగే సిబ్బందిని ఈ బందోబస్తుకు ఉపయోగిస్తున్నాము. గరుడ సేవ రోజున అధనంగా క్రైమ్ సిబ్బంది రంగంలోకి దిగి ఎలాంటి నేరాలు జరగకుండా నియంత్రణ చర్యలు చేపడతామన్నారు. తిరుమల నందు ట్రాఫిక్ పోలీసులు అప్రమత్తంగా ఉంటూ, భక్తులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా ప్రణాళికాబద్ధంగా విధులు నిర్వహించాలి. బ్రహ్మోత్సవాల సందర్భంగా తిరుమల రోడ్లపై ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా భక్తులు నిర్దేశిత పార్కింగ్ ప్రదేశాలలో తమ వాహనాలను పార్కింగ్ చేసుకుని పోలీసు వారికి తమతోటి భక్తులకు సహకరించాలన్నారు. శ్రీవారి భక్తులలో వెంకటేశ్వర స్వామి వారిని చూసుకొని, ఆహ్లాదకరమైన వాతావరణంలో ఆనందంగా భక్తిశ్రద్ధలతో విధులు నిర్వర్తించాలని, విధుల విషయంలో చాలా కఠినంగా వ్యహరిస్తానని జిల్లా ఎస్పీ సుబ్బరాయుడు హెచ్చరించారు. టీటీడీ అదనపు ఈఓ వెంకయ్య చౌదరి మాట్లాడుతూ భక్తులతో మర్యాదపూర్వకంగా మెలిగి, భక్తి భావంతో కట్టుదిట్టమైన భద్రతను అందించి, బ్రహ్మోత్సవాలను విజయవంతం చేయాలని పోలీస్ అధికారులకు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో టిటిడి సివిఎస్ఓ శ్రీధర్, జేఇఓ వీరబ్రహ్మం, అదనపు ఎస్పీలు రవిమనోహరాచారి శాంతి భద్రతలు, నాగభూషణరావు నేర విభాగం, రామకృష్ణ తిరుమల, శ్రీనివాసరావు సాయుధ దళం, తిరుమల డిఎస్పి విజయ్ శేఖర్, బందోబస్తు విధులు నిర్వర్తించబోయే డీఎస్పీలు, సీఐలు మరియు ఎస్సైలు పాల్గొన్నారు.





డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌కి స్వామివారి చిత్రపటాన్ని అందజేస్తున్న టీటీడీ అదనపు వెంకయ్య చౌదరి



తిరుమల శ్రీవారి దర్శనానికి డిక్లరేషన్ ఫామ్ మీద సంతకం చేస్తున్న ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి గారి చిన్న కుమార్తె పలిన అంజని కొణిదల



శ్రీవారి వెంగమాంబ అన్న ప్రసాద సత్రంలో అన్న ప్రసాదాన్ని స్వీకరిస్తున్న డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్

## విద్యుత్ దీప కాంతులతో శోభాయమానంగా తిరుమల గిరిలు

**తిరుమల, మేజర్‌న్యూస్:** తిరుమల శ్రీవారికి అక్టోబర్ 4 నుంచి 12వ తేదీ వరకు నవరాత్రి బ్రహ్మోత్సవాలను టీటీడీ అంగరంగ వైభవంగా నిర్వహించనున్నది. ఈ సందర్భంగా తిరుమలలోని పలు ప్రాంతాల్లో విద్యుత్ అలంకరణలు చేపట్టారు. ఇందులో భారీ దేవతా మూర్తులు కటౌట్లు పలు ప్రాంతాల్లో చెట్లకు ఎల్ఈడి బల్బులతో సుందరంగా అలంకరించి సోమవారం రాత్రి వెలిగించి పరిశీలించారు. విద్యుత్ దీప కాంతులతో తిరుమలగిరిలో దేదీప్యమానంగా వెలిగిపోతున్నాయి. ఈ విద్యుత్‌అలంకరణ పనులు పూర్తిస్థాయిలో ఏర్పాటు చేసి భక్తులను కనువిందు చేసేలా విద్యుత్ అలంకరణలు చేపడుతున్నామని టీటీడీ విద్యుత్ శాఖ అధికారులు తెలిపారు.















## విలేకరులు కావలెను

నేటి దినపత్రిక సూర్యలో తిరుపతి జిల్లాలోని కింది మండలాల్లో పనిచేయుటకు ఉత్సాహవంతులైన, యువకులు విలేకరులుగా కావలెను.

**వెంకటగిరి నియోజకవర్గం :**
1. డక్కలి, 2.బాలాయపల్లి

**సత్యవేడు నియోజకవర్గం :**
1.సత్యవేడు, 2. బి.ఎన్.కండ్రిగ, 3. నాగలాపురం, 4. పిచ్చాటూరు, 5. నారాయణవనం

**చంద్రగిరి నియోజకవర్గం :**
1.పాకాల, 2.చిన్న గొట్టికల్లు, 3.ఎర్రవారి పాలెం

కె.సురేష్‌బాబు (బ్రాంచ్ మేనేజర్) ఫోన్ నెంబర్: 9346318232

ఎన్.లక్ష్మినారాయణ (రీజనల్ మేనేజర్) ఫోన్ నెంబర్: 6301107116

## "శాంత స్ఫూర్తి సేవ ఫౌండేషన్" ఆధ్వర్యంలో అన్నదానం



**తిరుపతి ప్రెస్ క్లబ్,మేజర్ న్యూస్:** బుధవారం "మహాలయ అమావాస్య" సందర్భంగా స్థానిక రుయా ఆసుపత్రి మెయిన్ గేట్ వద్ద "శాంత స్ఫూర్తి సేవ ఫౌండేషన్"వ్యవస్థాపక అధ్యక్షుడు లోకాచారి సురేష్ ఆధ్వర్యంలో దాతల సహకారంతో 500 మంది పేదలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా లోకాచారి సురేష్ మాట్లాడుతూ..ఆకలితో ఉన్నవారికి అన్నదానం చేయడం ద్వారా పితృదేవతల ఆత్మశాంతి మరియు వారి ఆశీర్వాదం మనకు కలుగుతుందని మన సనాతన ధర్మం తెలియజేస్తుందని అన్నారు.కావున ప్రతినెల అమావాస్య రోజున తమ ఫౌండేషన్ ద్వారా నిర్వహించే అన్నదాన కార్యక్రమానికి ఎవరైనా మనసున్న దాతలు విరాళం అందజేయాలని అనిపిస్తే..9000469989 నెంబర్ కు ఫోన్ పే,గూగుల్ పే ద్వారా పంపవచ్చని ఆయన కోరారు.ఇతర వివరాలకు పై నెంబర్ను సంప్రదించాలని తెలిపారు.

## పాతాళగంగ పెల్లుబికింది



**చౌడేపల్లి, మేజర్న్యూస్:** మండలంలోని గడ్డంవారి పల్లి గ్రామపంచాయతీ పెద్దకమ్మపల్లి లో తెలుగు దేశం పార్టి మండల అంద్యక్షులు గువ్వల రమేష్ రెడ్డి ఆశిస్సులతో, కోయ రవినాయుడు ఆద్వర్యంలో యం.లలితమ్మ పొలంలో తవ్విన ఫారం ఫండ్ లో పాతాలగంగ పెల్లుబుకుతుంది. ఫారం ఫండ్ పూర్తి నిండి దాదాపు ఒక ఎకరం పారుతుంది. ఈ ఫారం ఫండ్తో లలితమ్మ పొలంలో పంటఅద్భుతంగా పండుతుంది.ఈ ఫారం ఫండ్తో తన పొలం మాత్రమే కాకుండా పక్కపొలంలో పంటలు కూడా పంటలు పండుతున్నాయి.

## రాజా నాయుడుకి జన్మదిన శుభాకాంక్షలు



**పెళ్లకూరు, మేజర్న్యూస్:** తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి దొడ్డపునేని రాజా నాయుడు కు మండలంలోని శిరసనంబేడు గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ యువ నాయకులు కె. ఆర్ చారిటబుల్ ట్రస్ట్ అధినేత వేలూరు కళ్యాణ్ రెడ్డి జన్మదిన శుభాకాంక్షలు తెలియచేసారు. నెల్లూరు పట్టణంలోని వారి నివాసం వద్ద మర్యాద పూర్వకంగ కలిసి శాలువాతో సత్కారించి హృదయపూర్వకంగా జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని భగవంతుని ప్రార్ధించారు.ఉన్నతి పదవులు మరెన్నో రాబోయే రోజుల్లో అందుకోవాలని మనస్ఫూర్తిగా కోరుకున్నారు.ఈ కార్యక్రమంలో రమా శంకర్, రవి, పుష్పరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## మహాత్మా గాంధీ భారతీయులకు ఎల్లపుడూ చిరస్మరణీయుడు



**పుత్తూరు, మేజర్ న్యూస్:** అహింస అనే ఆయుధంతో బ్రిటీష్ ప్రభుత్వం గుండెల్లో రైళ్ళ పరిగెత్తించిన మహాత్మా గాంధీ భారతీయులకు ఎల్లపుడూ చిరస్మరణీయుడని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి పోతుగుంట విజయ్ బాబు అన్నారు. మహాత్మా గాంధీ 155వ జయంతిని బుధవారం ఎంబి రోడ్డులోని తన కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గాంధీ స్ఫూర్తితో నేటి యువత సమ సమాజ స్థాపనకు కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో పరమేశ్వర మంగళం ఎంపిటిసి శ్రీజ బాలాజీనాయుడు, టిడిపి రాష్ట్ర వాణిజ్య విభాగం కార్యదర్శి ఇ.రవి నాయుడు టీడీపీ రాష్ట్ర ఎస్సీ సెల్ కార్య నిర్వాహక కార్యదర్శి జి.ధనపాల్, ఇంకా నాయకులు ఆరవ ప్రకాష్, జలకం నవీన్, కుమార్ రెడ్డి, మేఘనాధ్, చంద్ర యాదవ్, పోతుగుంట రమేష్, పాండురంగయ్య, పరంధామ్, సారధి, మణికంఠ పాల్గొన్నారు.

## 11 మద్యం బాటిళ్లు పట్టివేత



**వాకాడు మేజర్ న్యూస్ :** వాకాడు ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో గాంధీ జయంతి సందర్భంగా ఎక్సైజ్ పోలీసులు పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా చిట్టమూరు మండలం కుమ్మరిపాలెం గ్రామానికి చెందిన రౌతు చిన్న కోటయ్య అనే వ్యక్తి నుంచి180 ఎం.ఎల్ 11 మద్యం వాటిల్లను ఎక్సైజ్ పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎక్సైజ్ సీఐ ప్రసాద్ తెలిపారు.

## మద్యం, మాంసం విక్రయాల బంద్: ఎస్ఐ స్వర్ణ తేజ



**పలమనేరు మేజర్ న్యూస్ :** మండల పరిసర ప్రాంతాలలో బుధవారం అక్టోబర్ 2న మాంస విక్రయాలు, అక్రమంగా మద్యం అమ్మకాలు జరిపితే కఠిన చర్యలు తప్పవని పలమనేరు ఎస్ ఐ స్వర్ణ తేజమండల ప్రజలను తెలియజేశారు. గాంధీ జయంతిని పురస్కరించుకొని మండలంలో మాంసం విక్రయాలు అక్రమంగా మద్యం అమ్మకాలు వంటి అంశాలపై ప్రత్యేకంగా దృష్టి సారించినట్లు తెలిపారు.ఎవరన్నా మాంసం విక్రయించినా లేదా అక్రమంగా మద్యం అమ్మినా చట్టపరమైన చర్యలు తప్పవని ఎస్ఐ స్వర్ణ తేజహెచ్చరించారు.

## తిరుపతి ఐఐటీలో విద్యార్థులకు బహుమతులు పంపిణీ

**- తిరుపత ఐఐటి డైరెక్టర్ కే ఎన్ సత్యనారాయణ**




**శ్రీకాళహస్తి, మేజర్న్యూస్:** శ్రీకాళహస్తి నియోజకవర్గం ఏర్పేడు ఐఐటిలో ప్రతిష్టాత్మక ఇంటర్ కాలేజియేట్ ఇన్విటేషన్ టోర్నమెంట్ సమయోగ్ 2024 క్రీడాస్ఫూర్తి స్నేహభావానికి గొప్ప ఉదాహరణ. ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ తిరుపతి ఆధ్వర్యంలో సెప్టెంబర్ 28న ప్రారంభమైన ఈ కార్యక్రమం అక్టోబర్ 2న విజ యవంతంగా ముగిసింది. ఈ సంవత్సరం ఇది సంయోగ్ టోర్న మెంట్ యొక్క రెండవ ఎడిషన్, ఈ టోర్నమెంట్ లో వేరు వేరు క్రీడలకు గానూ తిరుపతి పరిసర ప్రాంతాల్లో 13 ప్రతిష్టాత్మక కళాశాలలు నుండి 700 మంది క్రీడాకారులు ఈ పోటీలకు హాజరయ్యారు. విజేతలకు ట్రోఫీలు, పతకాలు సర్టిఫికేట్లను అందచేశారు. వివిధ కళాశాలలు నుండి వచ్చిన అథ్లెట్లు. క్రీడాకారులు అగ్రస్థానాలు కోసం పోటీ పడుతుండగా టోర్నమెంట్ ఆసాంతం ఎంతో స్ఫూర్తితో క్రీడా స్ఫూర్తి తో నడిచింది. సందర్భంగా డైరెక్టర్ కె.ఎన్. సత్యనారాయణ తన ఉనికిని చాటుకుంటూ. విద్యలో క్రీడ ప్రాముఖ్యతను విద్యార్థులు సమగ్ర వికాసాన్ని ఎత్తిచూపుతూ స్ఫూర్తిదాయకమైన ప్రసంగాన్ని అందించారు. ఇటువంటి కార్యక్రమలు ద్వారా శారీరక దృఢత్వం. క్రీడా సంస్కృతిని పెంపొందించడానికి ఐఐటి తిరుపతి నిబద్ధతను ఆయన ప్రశంసించారు. టైకా స్పోర్ట్స్ వేర్, డెకాథ్లాన్. స్పోర్ట్స్ బొనాంజా ఉదారంగా స్పాన్సర్ చేసిన ఈ టోర్నమెంట్ క్రీడలను ప్రోత్సహించడంలో కార్పొరేట్, విద్యా రంగాలు సహకార ప్రయత్నా లకు నిదర్శనం. విద్యార్థి వ్యవహారాల డీన్ ప్రొఫెసర్ ఎన్.ఎన్. మూర్తి, ఫ్యాకల్టీ అడ్వైజర్ ఆర్. ఉదయ్ కుమార్ సుకుమారన్, తిరుపతి ఐఐటీ స్పోర్ట్స్ ఆఫీసర్ డాక్టర్ అయ్యప్పన్, విద్యార్థి క్రీడా కార్యదర్శి ప్రణవేష్ రెడ్డి. ఈ స్థాయి టోర్నమెంట్ను నిర్వహించడంలో వారి తిరుగులేని మద్దతు. మార్గదర్శకత్వం కీలకంగా ఉన్నాయి. పాల్గొనే అన్ని కళాశాలలు నుండి కోచ్లు, క్రీడా సిబ్బంది కూడా యువ క్రీడాకారులు ప్రతిభను పెంపొందించడంలో వారి పాత్ర కోసం ప్రత్యేకంగా ప్రస్తావించాల్సిన అవసరం ఉంది. సమయోగ్ 2024లో తెరలు గీసుకున్నప్పుడు, ఇది అథ్లెటిక్ ఎక్సలెన్స్ యొక్క వారసత్వాన్ని ఆరోగ్యకరమైన పోటీ స్ఫూర్తిని మిగిల్చింది. వర్ధమాన క్రీడా ఔత్సాహికులు తమ సామర్థ్యాలను ప్రదర్శించేందుకు క్రీడలు మరియు ఫిట్నెస్కు తమ మద్దతును బలోపేతం చేయడానికి సంస్థలకు ఇది వేదికగా ఉపయోగపడింది. ఈ టోర్నమెంట్ యొక్క విజయం భవిష్యత్ ఎడిషన్లకు మార్గం సుగమం చేస్తుంది, అథ్లెటిసిజం మరియు భాగస్వామ్యానికి మరింత గొప్ప విజయాలను అందిస్తుంది. ఐఐటీ తిరుపతి, సమయోగ్ వంటి కార్యక్రమాల ద్వారా, రీజియన్లోని విద్యార్థి క్రీడాకారులకు ప్రోత్సాహం యొక్క వెలుగుగా ప్రకాశిస్తూనే ఉంది అని తెలిపారు.

## విశాఖ ఉక్కు ప్రైవేటుపరం వద్దు : సిపిఐ ధర్నా

**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:** విశాఖ ఉక్కు కర్మాగారంను ప్రైవేటీకరణ చేస్తూ కాంట్రాక్టు ఉద్యోగులను వేలాది మందిని తొలగించడానికి నిరసిస్తూ శ్రీకాళహస్తి సిపిఐ ఆధ్వర్యంలో నిరసన ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విశాఖ ఉక్కును కాపాడుతామన్న కూటమి ప్రభుత్వం పట్టించుకోవడంలేదని, లక్షలాది కుటుంబాలు వీధిన పడుతుంటే రాష్ట్రంలోని అధికారి పార్టీకి పట్టదా




అని సిపిఐ నాయకులు ధ్వజమెత్తారు. శ్రీకాళహస్తి అంబేద్కర్ విగ్రహం వద్ద సిపిఐ ఆధ్వర్యంలో ఉక్కు కర్మాకారాన్ని ప్రైవేటీకరణను నిరసిస్తూ ఆందోళన చేపట్టారు. సిపిఐ డివిజన్ కార్యదర్శి జనమాల గురవయ్య ఆధ్వర్యంలో సిపిఐ నాయకులు విశాఖ ఉక్కు కర్మాకారంలో కాంట్రాక్ట్ కార్మికులను తొలగించడానికి నిరసిస్తూ వారికి మద్దతుగా ధర్నా నిర్వహించారు. విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు, కార్మికుల ఉద్యోగాలు కాపాడాలి అంటూ నినాదాలు చేశారు. సిపిఐ జిల్లా కార్యదర్శి మురళి మాట్లాడుతూ తిరుమల లడ్డుపై స్పందించిన అధికారపక్ష. ప్రతిపక్ష పార్టీలు విశాఖ ఉక్కు పరిశ్రమను ప్రైవేటీకరణలో భాగంగా కాంట్రాక్ట్ కార్మికులను తొలగిస్తుంటే ఎందుకు స్పందించడం లేదని నిలదీశారు. వారం రోజులు పాటు దీక్ష చేస్తున్న పవన్ కళ్యాణ్ ఉక్కు కర్మాగారం ను ప్రైవేటీకరణ ఆపే విధంగా వీధిని పడుతున్న లక్ష మంది కార్మిక కుటుంబాలకు అండగా ఎందుకు దీక్ష చేపట్టడం లేదని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు గోపి, గురవయ్య, శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## కార్వేటి నగరం ఎక్సైజ్ సర్కిల్ పరిధిలో 8 మద్యం షాపులు

**కార్వేటినగరం, మేజర్ న్యూస్:** కార్వేటి నగరం ఎక్సైజ్ సర్కిల్ పరిధిలో 8 మద్యం షాపులు వచ్చినట్లు ఎక్సైజ్ సిఐ సత్యనారాయణ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెండు సంవత్సరాలు కాలపరిమితి సంబంధించి ఆన్లైన్ ద్వారా ఆఫ్లైన్ ద్వారా టెండర్లు సంబంధించి ఈ నెల 9వ తేదీ సాయంత్రం ఐదు గంటల లోపు ఎక్సైజ్ కార్యాలయం లో స్వీకరిస్తున్నట్లు ఆయన తెలిపారు, కార్వేటి నగరం 2024 - 55, 00,000, 2025-2026 60,50,000, ఎస్ఆర్ పురం 2024-2052/55,00000,3025-2026 60,50,000, వెదురుకుప్పం , 2024-2025,55,00,000,2025-2026,60,50,000, పాలసముద్రం మండలం,2024-2025 55,00,000,2025-2026 60,50,000. మద్యంషాప్కి సంబంధించి టెండర్లు సమర్పించినారు. ప్రతి మద్యం దుకాణానికి ఎన్ని టెండర్ అయినా వేయొచ్చు అన్నారు. ప్రతి టెండర్కు రెండు లక్షల రూపాయలు నాన్ రీఫ్రెండ్బుల్ ధరవతూ పూర్తి వివరాలకు కార్యాలయాలు సమయాల్లో సీఐ సత్యనారాయణ 9160993955, ఎస్ ఐ మోసెస్ 9440360014, 9703139207,9959670010 సంప్రదించాలని ఆయన తెలిపారు.

## గాంధీ జయంతి సందర్భంగా స్వాతంత్ర్య సమరయోధుడుకి సన్మానం

**నాయుడుపేట, మేజర్ న్యూస్:** స్వాతంత్ర్య సమరయోధుడు మిరియాల వెంకటనారాయణను సన్మానించిన మాజీ ఏఎంసీ చైర్మన్ తంబిరెడ్డి జనార్దన్ రెడ్డి,1940 సంవత్సరంలో మహాత్మా గాంధీ నాయుడుపేట పట్టణానికి వచ్చిన సందర్భంగా ఆయనతో కలిసి స్వాతంత్ర సంగ్రామంలో పాల్గొన్న పట్టణానికి చెందిన మిరియాల వెంకటనారాయణ ను గాంధీ జయంతి సందర్భంగా నాయుడుపేట మాజీ ఏఎంసీ చైర్మన్ తంబిరెడ్డి జనార్దన్ రెడ్డి సన్మానించారు.ఈ సందర్భంగా మిరియాల వెంకటనారాయణకు తంబిరెడ్డి జనార్దన్ రెడ్డి శాలువా కప్పి,పూలమాలవేసి ఘనంగా సన్మానించారు.మిరియాల వెంకటనారాయణకు స్వాతంత్ర సమరయోధుడు గా గుర్తింపు ఉంది.ఆయన తండ్రి గోవిందయ్య మాజీ ప్రధాని జవహర్లాల్ నెహ్రూతో కలిసి స్వాతంత్ర సంగ్రామంలో పాల్గొని సేవలందించారు.గాంధీ జయంతి సందర్భంగా స్వాతంత్ర్య సమరయోధులను గుర్తించి పట్టణానికి చెందిన 95 ఏళ్ల వయసు గల మిరియాల వెంకటనారాయణను సన్మానించడం తనకు సంతోషంగా ఉందని మాజీ ఏఎంసి చైర్మన్ తంబిరెడ్డి జనార్దన్ రెడ్డి తెలియజేశారు.తంబిరెడ్డి వెంట గోవా మాధవయ్య తదితరులు ఉన్నారు.



## క్రీడా పోటీల్లో సత్తా చాటిన డిగ్రీ కళాశాల విద్యార్థులు

**కుప్పం,మేజర్ న్యూస్:** జిల్లా స్థాయి అథ్లెటిక్ పోటీల్లో కుప్పం డిగ్రీ కళాశాల విద్యార్థినులు బి.కం మూడోవ సంవత్సరం హై జె.మౌనిక జంప్ నందు మొదటి స్థానం సాధించినట్లు తెలిపారు. బి.కం ద్వితీయ సంవత్సరం చదువుతున్న ఎం.దర్శిని జిల్లా స్థాయిలో షాట్ పుట్ నందు రెండో స్థానంలో గెలుపొంది ఈ నెల 4 వ తేది నుంచి 6 వ తేది వరుకు రాజమండ్రిలో జరగబోయే రాష్ట్ర స్థాయి జూనియర్ అథ్లెటిక్ పోటీలలో పాల్గొననున్నారని కళాశాల వైస్ చైర్మన్ సాగర్ రాజు తెలిపారు. ఎంపికైన విద్యార్థినిలను ప్రిన్సిపాల్ డి.సుధారాణి, ఫిజికల్ డైరెక్టర్ సుధాకర్, అధ్యాపకులు, కళాశాల విద్యార్థులు అభినందిస్తూ రాష్ట్ర స్థాయి పోటీల్లో గెలుపొందాలని శుభాకాంక్షలు తెలిపారు.




## దొంగ తనం కేసులో ఒకరు అరెస్టు ... 106 గ్రాముల బంగారు నగలు స్వాధీనం



**సూళ్లూరుపేట మేజర్‌న్యూస్:** సూళ్లూరుపేట, తడ మండలాల పరిధిలో శ్రీసిటి లో పలు చోట్లు రాత్రి పగలు అనే తేడా లేకుండా ఓ గజ దొంగను బుధవారం తడ ఎసై కొండి పి నాయుడు పట్టుకుని నాయుడు పేట డియస్పి చెంచుబాబు సూళ్లూరుపేట సి . ఐ మురళి కృష్ణ ఆధుర్యంలో హాజరు పరిచి వారి వద్ద నుంచి 106 గ్రాముల బంగారు ఆభరణాలను స్వాధీనం చేసుకున్నారు అనంతరం డియస్పి చెంచు బాబు మాట్లాడుతూ తడ గ్రామం సుజాత నగర్ లో ఓ ఇంట్లో పట్టపగలే దొంగతనానికి పాల్పడిన చందన మణికంఠ అనే వ్యక్తి పాత నేరుస్తుడే ఇతను ఉభయ గోదావరి జిల్లాలలో వైజాక్ పార్వతీపురం ఏరియాలో కూడ దొంగతనాలకు పాల్పడుతూ ఉండే వాడు ముద్దాయి మన్యం జిల్లా కు చెందిన వ్యక్తి శ్రీ సిటి లో ప్రవేటు ఉద్యోగం చేస్తూ చెడు అలవాట్లు కు బానిస కావడంతో ఈ దొంగ తనాలు చేయడం జరుగు తుంది అన్నారు తడ పోలీసులు సాంకేతిక పద్దతిలో పట్టుకోవడం జరిగిందన్నారు ఈ సందర్భంగా తడ పోలీసులు వెంకటేశ్వర్లు నాగార్జున రాజేష్ సుబ్రమణ్యం సుహల్ కు రివార్డుల కోసం ఉన్నత అధికారులకు సమాచారం అందించామన్నారు.

## ఘనంగా గాంధీ జయంతి ఉత్సవాలు



**పలమనేరు మేజర్ న్యూస్** : పలమనేరు శాఖ గ్రంధాలయంలో గాంధీ లాల్ బహదూర్ శాస్త్రి యొక్క చిత్రపటాలకు పూలమాలలు వేసిజయంతి ఉత్సవాలను ఘనంగా జరుపుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రంథాల అధికారి హేమకుమార్ మాట్లాడుతూ నేటి యువతలో దేశం కోసం ఆలోచించేటువంటి దేశభక్తి భావాలను, సామాజిక స్పృహను ,తోటి వారికి సహాయం చేయాలన్నటువంటి దాన గుణాన్ని అలవర్చుకొని దేశఅభివృద్ధికి సామాజిక అభివృద్ధికి తోడ్పడాలని యువతకు పిలుపునిచ్చారు. విశ్రాంతి ఉపాధ్యాయ జిల్లా అధ్యక్షులు గుర్రాజ రావు గారు మాట్లాడుతూ స్వాతంత్ర సమరయోధుల త్యాగాలు మరవరాదని వారి యొక్క స్ఫూర్తిని కొనసాగించాలని తెలిపారు ఈ కార్యక్రమంలో విశ్రాంతి ఉపాధ్యాయులైన మోహన్, గురు స్వామి నాయుడు, మురళి , పలమనేరు యోగ గురువు నంద గోపాల్, మధుమోహన్ మొదలగు వారు పాల్గొన్నారు

## స్వచ్ఛతాహి సేవలో ఆదర్శంగా నిలవాలి : జిఎస్ఆర్ కృష్ణమూర్తి పిలుపు

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్:** స్వచ్ఛతాహి సేవలో దేశం ఆదర్శంగా నిలిచేందుకు కృషి చేయాలని జాతీయ సంస్కృత విశ్వవిద్యాలయం ప్రొఫెసర్ జిఎస్ఆర్ కృష్ణమూర్తి పిలుపునిచ్చారు. కేంద్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు గాంధీ జయంతిని పురస్కరించుకొని బుధవారం విశ్వవిద్యాలయంలోని ఇండోర్ స్టేడియంలో స్వచ్ఛతాహి సేవ అనే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విశ్వవిద్యాలయ వైస్-చాన్సలర ప్రొఫెసర్ జిఎస్ఆర్ కృష్ణమూర్తి విచ్చేసి సపాయి కర్మచారులకు సఫాయి కిట్లు అందజేశారు. విశ్వవిద్యాలయం ఇన్చార్జి రిజిస్ట్రార్ ప్రొ.రమాశ్రీ సపాయి కర్మచారులు ఆరోగ్య భద్రత విషయంలో జాగ్రత్తలను తెలియజేశారు. విశ్వవిద్యాలయ హెల్త్ సెంటర్ డా.బి.బాలదత్తాత్రేయ సమక్షంలో సపాయికర్మచార్లకు అందరికీ కూడా వైద్య పరీక్షలు చేసి, వారి ఆరోగ్య రక్షణకు కావలసిన సలహాలు సూచనలను అందించారు.ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డా.ఎ.చందులాల్, స్వచ్ఛత సేవా కార్యక్రమ నిర్వాహకుడు యూనిట్-4 ప్రోగ్రాం ఆఫీసర్ వి.సేతురామ్ పాల్గొన్నారు.




## 26న నిర్వాన్ ఎంటర్ టైన్మెంట్ ఆధ్వర్యంలో సంగీత కచేరి

**-సంగీత ప్రియులకు,యువతకు డాలర్స్ దివాకర్ రెడ్డి పిలుపు**

**తిరుపతి ప్రెస్‌క్లబ్, మేజర్ న్యూస్:** ఈనెల 26వ తేదీ శనివారం సాయంత్రం 5 గంటల నుంచి రాత్రి 8 గంటల వరకు డాలర్స్ గ్రూప్ సహకారంతో నిర్వాన్ ఎంటర్ టైన్మెంట్ ఆధ్వర్యంలో "కార్తీక్ కాన్సెర్ట్"పేరుతో సంగీత కచేరి నిర్వహిస్తున్నట్లు డాలర్స్ గ్రూప్ అధినేత దివాకర్ రెడ్డి తెలిపారు. ఈ మేరకు గురువారం స్థానిక ప్రెస్క్లబ్లో కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్ ను నిర్వాహకులతో కలిసి ఆయన ఆవిష్కరించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ.గోవా, చెన్నై,హైదరాబాద్, బెంగుళూరు వంటి మహా నగరాల్లో ఇలాంటి మ్యూజిక్ కాన్సర్ట్ (సంగీత కచేరి)ను వీక్షించడానికి సంగీత ప్రియులు ఖర్చుకు వెనకాడకుండా వెళ్లి వినోదాన్ని పొంది వచ్చేవారని అన్నారు.అలాంటి ఇబ్బంది లేకుండా మన రాష్ట్రంలోనే ముఖ్యంగా తిరుపతి నగరంలో సంగీత ప్రియుల సౌకర్యార్థం ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామని అన్నారు.10 నుండి 15వేల మంది యువతను ఒకచోట పోగేసి,వారికి వినోదాన్ని అందించడమే తమ ముఖ్య ఉద్దేశమని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా,ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా..భారీ ఎత్తున పోలీసు భద్రత,అలాగే ప్రైవేటు సెక్యూరిటీని కూడా ఏర్పాటు చేస్తున్నామన్నారు.ఇప్పటికే బెంగళూరు, చెన్నై,హైదరాబాద్ తదితర నగరాల నుంచి యువత కార్తీక్ కాన్సెర్ట్ ను



చూసి ఆనందించడానికి చాలావరకు టికెట్లను బుక్ చేసుకోవడం జరిగిందని అన్నారు.ఇంకా టికెట్లు అందుబాటులో ఉన్నాయని,వాటిని "బుక్ మై షో" ద్వారా రిజర్వ్ చేసుకోవచ్చని తెలిపారు.టికెట్ల ధరలు 600,1200, 1900,3500 ఇలా నాలుగు కేటగిరీల్లో నిర్ణయించడం జరిగిందని ఆయన వివరించారు.కావున ఉమ్మడి చిత్తూరు జిల్లాలోని సంగీత ప్రియులు,యువత ఈ సంగీత కచేరీకి విచ్చేసి వినోదం పొందాలని ఆయన పిలుపునిచ్చారు. సమావేశంలో కార్యక్రమ నిర్వాహకులు ప్రవీణ్ కుమార్ రెడ్డి, జయప్రకాష్ రెడ్డి, సజిత్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## నా డబ్బులు రాబట్టుకోవడానికి ఇబ్బంది పెట్టాను..క్షమించండి

**తిరుపతి ప్రెస్‌క్లబ్, మేజర్‌న్యూస్:** నీ నుండి నాకు రావలసిన 25 లక్షల రూపాయల కోసం అనరాని మాటలు అని,అపనిందలు వేసి,అవమానం చేసినందుకు పత్రికా ముఖంగా క్షమాపణలు కోరుతున్నానని స్థానిక డిఆర్ మహల్ వద్ద నివాసముంటున్న పి.సాయి కృష్ణ అన్నారు.బుధవారం స్థానిక ప్రెస్ క్లబ్ లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన తన కుటుంబ సభ్యులతో కలిసి మాట్లాడుతూ..తనది రేణిగుంట మండలం గాజులమండ్యం గ్రామం అని,గత పదేళ్లుగా తిరుపతిలో నివాసం ఉంటున్నానని,అదే గ్రామానికి



చెందిన మల్లం మణికంఠరెడ్డితో కలిసి 2021లో రియల్ ఎస్టేట్ వ్యాపారం చేశానని అన్నారు.ఎన్నో పర్యాయాలు వ్యాపారంలో వచ్చిన లాభాలను తనకు ఆయన ఇవ్వడం జరిగిందని తెలిపారు.అదే నమ్మకంతో 25 లక్షల రూపాయలు వ్యాపారంలో పెట్టుబడి పెట్టానన్నారు.డబ్బులు ఇచ్చి మూడున్నర ఏళ్లయినా,అతను నాకు వ్యాపారంలో నష్టాన్ని చూపి డబ్బులు ఇవ్వకుండా గడుపుతూ వచ్చారన్నారు. తనకు అప్పు ఇచ్చిన వారు డబ్బు కోసం తను చాలా రకాలుగా ఇబ్బంది పెట్టారని,ఆ బాధను,కోపాన్ని మణికంఠ రెడ్డి పై తాను కూడా చూపానని అన్నారు.తన కుటుంబ సభ్యులు,బంధువులు,గ్రామ పెద్దలు అందరూ కలిసి అతనితో చర్చించడం ద్వారా ఇప్పటికి 8.5 లక్షలు ఇవ్వడం జరిగిందని అన్నారు. మిగిలిన 15 లక్షల కూడా త్వరలో ఇస్తానని ఒప్పుకోవడం జరిగింది.కావున మణికంఠ రెడ్డికి తాను మనస్పూర్తిగా పత్రికా ముఖంగా క్షమాపణలు చెబుతున్నానని అన్నారు.సమావేశంలో యశోద, లత, మురళి, వేణు పాల్గొన్నారు.

## తిరుపతికి మద్యం షాపులు ఎక్కువ కేటాయించడం సిగ్గుచేటు

**– గాంధీవిగ్రహంముందు నిరసన**

**- తిరుపతి నీ మద్యంరహిత ప్రాంతంగా గుర్తించాలి**



**తిరుపతి రెవిన్యూ , మేజర్ న్యూస్:** గాంధీ జయంతిని పురస్కరించుకుని అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం ఐద్వా ఆధ్వర్యంలో ఈ రోజు గాంధీ విగ్రహానికి పూలమాలవేసి నివాళి అర్పించారు. అనంతరం కళ్ళకు నల్ల రిబ్బన్లు కట్టుకొని నూతన మద్యం పాలసీని వ్యతిరేకిస్తూ ని నా ది స్తూ నిరసన తెలపడం జరిగింది . లిఈ సందర్భంగా జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఎం జయంతి, డాక్టర్ పి సాయి లక్ష్మి మాట్లాడుతూ నూతన మద్యం పాలసీ అక్టోబర్ నెల నుండి అమలు కానున్నది. దీనిపలితంగా జిల్లాకు రాష్ట్రంలోనే అత్యధిక సంఖ్యలో మద్యం షాపులు కేటాయించి ప్రజలను మత్తులో ముంచడం సరైంది కాదు. ఎన్నికల సందర్భంలో గత ప్రభుత్వం అమ్మిన బ్రాండ్ల కంటే నాణ్యమైన మద్యాన్ని అందిస్తామని హామీ ఇచ్చారు. నాణ్యమైన మద్యం అంటే మహిళలపై హింస జరగకుండా, మహిళల అక్రమ రవాణా జరగకుండ, ప్రమాదాలను నివారించే మద్యాన్ని సరఫరా చేస్తారా? అంటూ ఎద్దేవా చేశారు. తిరుపతిని మద్యరహిత ప్రాంతంగా ప్రకటించాలని గతం నుండి మహిళా సంఘాల అనేక కార్యక్రమాలు చేపడుతున్న ఇవేవీ పట్టించుకోకుండా జిల్లాకు అదనంగా మద్యం షాపులు కేటాయించడం ఏంటని ప్రశ్నించారు? తిరుపతిలో ఎందుకు మద్యాన్ని ఏరులై పారిస్తున్నారో? తిరుపతి పవిత్రత గురించి మాట్లాడే బిజెపి టిడిపి జనసేన నాయకులు సమాధానం చెప్పాలి.ఇప్పటికే గుడి బడి తేడా లేకుండా ఎక్కడపడితే అక్కడ మద్యం షాపులు ఉన్నాయని తెలిపారు వీటిని తగ్గించాలని నియంత్రించాలని మహిళలపై జరుగు హింసను అరికట్టాలని మహిళల అక్రమ రవాణా నివారించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులుడివైఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు జయచంద్ర, రైతు సంఘం జిల్లా కార్యదర్శి పి.హేమలత , ఐద్వా నాయకులు కోమలమ్మ, సాయిదీప్తి,లత,బుజ్జమ్మ రాజు,జెవివి నాయకులు ఓ వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గాంధీ జయంతి వేడుకలు

**పలమనేరు మేజర్ న్యూస్ :** బాపూజీ ఉద్యానవనంలో ఉన్న గాంధీ విగ్రహానికి రాష్ట్ర అధికార ప్రతినిధి బి.వి.ఎం శివశంకర్ ఆధ్వర్యంలో పూల హారం వేసి పూజలు చేపట్టారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.... బిజెపి పాసిస్ట్ శక్తుల నుండి దేశాన్ని కాపాడాలన్నారు. అదేవిధంగా విజయవాడలో వరదల వలన పూర్తిగా నష్టపోయిన వారికి నష్టపరిహారం ఇంకను




చెల్లించాలన్నారు. అదేవిధంగా వర్షాల వలన పాడైన రోడ్లుపునరుద్ధరించాలన్నారు.నేటి తరం యువతమహాత్మా గాంధీ ఆశయాలకు అనుగుణంగా పయనించాలన్నారు. వరదలవలన ఇల్లు కోల్పోయిన వారికి వెంటనే ఇల్లు మంజూరు చేయాలన్నారు. గాంధీ జయంతి రోజు రాష్ట్ర అధికార ప్రతినిధి బి.వి.ఎం శివశంకర్ ఆధ్వర్యంలో నోటికి నల్ల రిబ్బన్ కట్టుకొని నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట దొరస్వామి, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ చందనా స్రవంతికి ఘన సన్మానం

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి పట్టణం ఎంజీఎం హెటల్‌లో ఏపీ పట్టణ ఆర్థిక మౌలిక సదుపాయాల అభివృద్ధి సంస్థ డైరెక్టర్‌గా నియామకమైన సందర్భంగా డాక్టర్ష చందనా స్రవంతిని ఘనంగా సన్మానించారు. ఆయన మాట్లాడుతూ పేద మధ్యతరగతి నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని, మీకు ఈ నామినేటెడ్ పదవుల్లో స్థానం దక్కడం మీ అదృష్టం అనీ కొనియాడారు ఈ కార్యక్రమంలో జనమాల గురవయ్య, పారి మధు. పాడేటి రవి. కలపాటి విజయ్ కుమార్, గుమ్మడి మురళి రాజా, సుబ్రహ్మణ్యం, వెంకట్రావు పాల్గొన్నారు.



## పేదలకు దుప్పట్లు వితరణ



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** సిటీ ఛాంబర్ ఆధ్వర్యంలో గాంధీ జయంతి వేడుకలు బుధవారం రుయా ఆస్పత్రి వద్ద ఘనంగా నిర్వహించారు. తిరుపతి సిటీ ఛాంబర్ 1173వ కార్యక్రమంలో భాగంగా గాంధీ155వ జయంతి సందర్భంగా 155 దుప్పట్లను రుయా ఆస్పత్రి పేద రోగులకు అలిపిరి పరిసరాలలో అనాధాలకు దుప్పట్లను వితరణ చేశారు. సిటీ ఛాంబర్ వ్యవస్థాపక అధ్యక్ష, కార్యదర్శులు ఆయుబుఖాన్, షణ్ముగం యాదవ్ మాట్లాడుతూ 1997లో తిరుపతి సిటీ చాంబర్ ఆధ్వర్యంలో రుయా ఆసుపత్రిలో గాంధీ విగ్రహం వద్ద ప్రతి సంవత్సరం గాంధీ జయంతి స్వాతంత్ర దినోత్సవం గణతంత్ర దినోత్సవం వేడుకలను క్రమం తప్పకుండా నిర్వహిస్తున్నామన్నారు. ప్రతి పౌరుడు గాంధీజీ చూపిన శాంతి, సత్యాగ్రహం మార్గంలో నడిచి ప్రపంచ శాంతికి దోహదపడాలని కోరారు. ఈ కార్యక్రమంలో తిరుపతి సిటీ ఛాంబర్ ఉపాధ్యక్షులు ప్రో. స్టాన్లీ జయకుమార్, డా.కరుణానిధి, వేణు పాల్గొన్నారు.

## పేదలకు వస్త్ర, అన్నదానం

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** గాంధీ జయంతిని పురస్కరించుకొని కస్తూరిబా గాంధీ కేంద్ర ట్రస్ట్ చైర్మన్ దానిని రాయులు ఆధ్వర్యంలో బుధవారం గాంధీ రోడ్డులోని ట్రస్ట్ కార్యాలయం వద్ద మహళలకు వస్త్రదానం, పేదలకు అన్నదానం నిర్వహించారు. దీనికి ముందు గాంధీ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి ఘన నివాళులు అర్పించారు. డాక్టర్ పిసి రాయలు మాట్లాడుతూ అహింస మార్గాన్ని ఎంచుకొని సమాజాన్ని సన్మార్గంలో నడిపి దేశ స్వాతంత్ర్యం సాధించిన జాతిపిత మహాత్మ గాంధీ జయంతి వేడుకలు జరుపుకోవడం సంతోషకరమన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నియోజకవర్గ కన్వీనర్ అజయ్ శరత్ కుమార్, సుబ్బు యాదవ్, ట్రస్ట్ డైరెక్టర్ శ్రీదేవి, మధుసూదన్ రెడ్డి, ఉదయగిరి కృష్ణమూర్తి, సుబ్రమణ్యంరెడ్డి, ఉమాపతి, పార్థసారథి, కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు.



## గాంధీ నేర్పిన సూత్రం అహింసా మార్గం: ఎమ్మెల్యే

**సూళ్లూరుపేట, మేజర్‌న్యూస్:** మహాత్మాగాంధీ జయంతిని పురస్కరించుకొని బస్టాండ్ సమీపంలో ఉన్న గాంధీ మందిరంలో జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముందుగా ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ చేతులు మీదుగా మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళి సమర్పించారు. నెలవల విజయశ్రీ మాట్లాడుతూ అహింసా మార్గం ద్వారా కూడా స్వాతంత్రం సాధించవచ్చునని చాటి చెప్పిన మహాత్ములు గాంధీ అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి తిరుమూరు సుధాకర్ రెడ్డి,పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు ఆకుతోట రమేష్, కార్యదర్శి కిషోర్, టీడీపీ సెల్ అధ్యక్షుడు చిట్టేటి పెరుమాళ్, పార్థసారధి,టిడిపి నేతలు పచ్చువ మాధవ నాయుడు,వెంకీ యాదవ్, మేడా సాయి, అలవల శ్రీనివాసులు, బండారు ఆంజనేయులు పాల్గొన్నారు.



## ఘనంగా గాంధీ జయంతి

**పలమనేరు, మేజర్‌న్యూస్:** జాతిపిత మహాత్మా గాంధీ జయంతి వేడుకలను పలమనేరులో బుధవారం ఘనంగా నిర్వహించారు. పలమనేరు పురపాలక సంఘం వద్దనున్న బాపూజీ ఉద్యానవనంలోని గాంధీజీ విగ్రహానికి పలమనేరు శాసనసభ్యులు అమరనాథ రెడ్డి పూలవాలలు వేసి పూజలు నిర్వహించారు. గాంధీజీ సేవలను ఆయన కొనియాడారు. మహాత్మా గాంధీజీ ఆశయ సాధనకు మనమందరం కృషి చేద్దామని పిలుపునిచ్చారు. అనంతరం పిల్లల ఆటవిడుపు కోసం ఏర్పాటు చేసిన ఊయలలను ప్రారంభించి అందుకు సహకరించిన దాత శ్రీపురం సీతారామయ్యను సన్మానించారు. అదేవిధంగా స్వచ్ఛతాహి సేవా కార్యక్రమంలో భాగంగా ఉద్యానవన పరిసర ప్రాంతాలను అధికారులు, నాయకులతో శుభ్రం చేశారు. తదనంతరం మున్సిపల్ శాఖ ఆధ్వర్యంలో కొనుగోలు చేసిన సెప్టిక్ ట్యాంక్ క్లీనింగ్ వాహనాన్ని ఆయన ప్రారంభించారు. మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికుల ఆరోగ్య పరిస్థితిపై ఆయన అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రమణారెడ్డి, అధికారులు సిబ్బంది, తెలుగు దేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## విలువలు పెంచడంలో పెద్దలది కీలక పాత్ర : లక్ష్మి

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** సమాజంలో అర్థవంతమైన విలువలను చిన్నపిల్లల్లో పెంపొందించడంలో పెద్దలు కీలక పాత్ర పోషిస్తారని డిస్టిక్ కోపరేటివ్ఆఫీసర్ లక్ష్మీ పేర్కొన్నారు. శ్రీవేంకటేశ్వర విశ్వవిద్యాలయంలోని గృహ విజ్ఞాన శాస్త్రం విభాగం ఆధ్వర్యంలో వయోవృద్ధుల దినోత్సవం వర్సిటీ నర్సరీ స్కూల్లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆమె ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఆమె మాట్లాడుతూ కుటుంబంలో చిన్నపిల్లలలో నైతిక, మానసిక, సాంఘిక విలువలను పెంపొందించడంలో వయోవృద్ధులు ఎంతో కీలకంగా వ్యవహరిస్తారన్నారు. ఆచార్య కె.అనురాధ మాట్లాడుతూ నేటి ఆధునిక సమాజంలో ఉమ్మడి కుటుంబ వ్యవస్థలు విచ్ఛిన్నం కావడం ద్వారా చిన్న పిల్లల్లో నైతిక, సామాజిక అంశాల గురించి వారికి వివరించేవారు కరువయ్యారన్నారు. కుటుంబంలో పెద్దవారు ఉండడం ద్వారా చిన్నపిల్లలలో మానసిక, నైతిక, సాంఘిక విషయాలలో మన వైఖరుల పట్ల పూర్తిస్థాయిలో అభివృద్ధి సాధించే అవకాశం ఉందన్నారు. స్కూల్లోని వివిధ ప్రత్యేకతలు, ఆధునిక సౌకర్యాల గురించి వివరించారు. దేశంలో ఉమ్మడి కుటుంబ వ్యవస్థ గురించి, ఆవశ్యకత గురించి విద్యార్థిలకు, తల్లిదండ్రులకు చక్కగా వివరించారు. నర్సరీ పాఠశాలలో వయోవృద్ధులకు ఆటల, పోటీలు నిర్వహించి వారిలో ఆనందాన్ని కలిగించారు. ఈ కార్యక్రమంలో గృహ విజ్ఞాన శాస్త్రం విభాగాధిపతి ఆచార్య కోలా మంజుల, డాక్టర్ బి.స్వరూప రాణి, ఆచార్య సుచరిత, నర్సరీ స్కూల్ టీచర్లు డాక్టర్ సుదర్శనమ్మ, రాధిక, పరిశోధకులు, విద్యార్థులు పాల్గొన్నారు.




## ప్రతి ఒక్కరూ మొక్కల పెంపకం చెయ్యండి



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి పట్టణం పీపుల్స్ వెల్ఫేర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో గాంధీ జయంతిని పురస్కరించుకొని జూనియర్ కళాశాలలో చెట్ల పంపకం కార్యక్రమాన్ని నిర్వహించారు. జూనియర్ కళాశాల ఆవరణంలో మొక్కలు నాటారు. గాంధీజీ స్ఫూర్తితో సామాజిక సేవా కార్యక్రమంలో భాగంగా వృక్షో రక్షతి రక్షిత అని చెట్లు పెంచితేనే మనం జీవిస్తామని ప్రతి ఒక్కరూ చెట్లు పెంచడం బాధ్యతగా తీసుకోవాలని ట్రస్ట్ సభ్యులు కోరారు. శ్రీకాళహస్తి స్వామి విద్యాప్రకాశానంద మెన్స్ జూనియర్ కళాశాలలో పీపుల్స్ వెల్ఫేర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో గాంధీ జయంతిని పురస్కరించుకుని చెట్లను నాటే కార్యక్రమాన్ని చేపట్టారు. పీపుల్స్ వెల్ఫేర్ ట్రస్ట్ సభ్యులు, కళాశాల అధ్యాపకులు సంయుక్తంగా కళాశాల ఆవరణంలో చెట్లు నాటి కార్యక్రమాన్ని నిర్వహించారు. ట్రస్ట్ సభ్యులు మాట్లాడుతూ సామాజిక సేవా కార్యక్రమాల్లో భాగంగా తమ ట్రస్టు అనే కార్యక్రమాల అమలు చేస్తుందని, పర్యావరణం పరిరక్షించాలంటే చెట్లు పెంచాలన్నారు. మానవ మనుగడ సాగించాలంటే ప్రతి ఒక్కరు చెట్లు పెంచడం బాధ్యతగా తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు మాజీ కౌన్సిలర్ షాకిర్ అలీ. ఏడుకొండలు. జిఎంఆర్ అధినేత సుబ్రహ్మణ్యం. రిటైర్డ్ గంగ ఇంజనీర్ నందగోపాల్. విజయ్ సారధి. గిరిప్రసాద్. కందటి శేఖర్. షఫీ తదితరులు పాల్గొన్నారు.

## గాంధీ విగ్రహానికి మున్సిపల్ చైర్మైన్ నివాళి

**సూళ్లూరుపేట, మేజర్‌న్యూస్:** అహింసా అనే ఆయుధంతో బ్రిటీషు వారిని తరిమి కొట్టిన సమర యోధుడు ప్రపంచానికి స్ఫూర్తి నిచ్చిన జాతిపిత మహాత్మా గాంధీ జయంతిని మున్సిపల్ చైర్మెన్ దబ్బల శ్రీమంత్ రెడ్డి ఆధ్వర్యంలో గాంధీ విగ్రహానికి ఘనంగా పూల మాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గాంధీ మహాత్ముడు భారత దేశం కోసం శాంతియుతంగా పోరాటాల ఫలితమే ఈ రోజు మనం స్వేచ్ఛగా ఉన్నామన్నారు గాందీ కలలను నిజం చేస్తూ దివంగత నేత వైఎస్ రాజశేఖరరెడ్డి తనయుడు మాజి ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి సచివాలయాలు ఏర్పాటు చేసి గ్రామ స్వరాజ్యం తీసుకు వచ్చిన ఘనత ఆయనకే దక్కిందని అన్నారు ఈ కార్య క్రమంలో కళత్తూరు శేఖర్ రెడ్డి 'సునీల్ రెడ్డి కార్పొరేటర్లు సిబ్బంది పాల్గొన్నారు.

## గాంధీ ఆదర్శాలను భావితరాలకు అందించాలి

**ఓజిలి, మేజర్‌న్యూస్:** మహాత్మాగాంధీ జీవన విధానం ప్రతి ఒక్కరికీ ఆదర్శమని తిరుపతి పార్లమెంటు ముస్లిం మైనార్టీ ఉపాధ్యక్షులు షేక్ ఖలీల్ భాషా అన్నారు. మహాత్మా గాంధీ 155వ జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూల మాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఆయన మాట్లాడుతూ మహాత్మా గాంధీ జీవనం గురించి మనం చిన్నప్పటి నుంచి చదువుతున్నామన్నారు. నేటి సమాజంలో మనందరం తొందరగా ఫలితాలు రావాలని ఆశిస్తున్నామని, గాంధీ జీవితంలో న్యాయబద్ధంగా ఓపికతో పోరాడుతూ అనేక విజయాలు సాధించారన్నారు. గాంధీ మహనీయులు ప్రతి రోజూ నమ్మిన సిద్ధాంతం ప్రకారం నిరంతరాయంగా చేసిన కృషి ఫలితంగా ఉద్యమాలు సఫలీకృతమయ్యాయని, ఒక్కరోజులో ఫలితం రాలేదన్నారు.



## గాంధీజీ ఆశయాలను నెరవేర్చటమే ప్రభుత్వ ధ్యేయం

**రామచంద్రపురం, మేజర్‌న్యూస్:** గాంధీజీ ఆశయాలను నెరవేర్చడమే ప్రభుత్వ ధ్యేయంగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రాత్రింబవలు కృషి చేస్తున్నారని తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు మేకల తిరుమలరెడ్డి అన్నారు. బుధవారం మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా మండలంలోని అన్ని పంచాయతీలలో గ్రామసభలను నిర్వహించారు. ఇందులో భాగంగానే మండలంలోని రాయలచెరువు పంచాయతీలో నిర్వహించిన గ్రామ సభలో ఆయన పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి పంచాయతీ అభివృద్ధికి ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేస్తున్న ఘనత చంద్రబాబునాయుడుకే దక్కుతుందని చెప్పారు తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చి అతి తక్కువ కాలంలోనే ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారని రానున్న రోజులలో మరెన్నో సంక్షేమ పథకాలను ఆగు అమలు చేయబోతున్నారని చెప్పారు అనంతరం స్వచ్ఛతే కార్యక్రమంలో భాగంగా గ్రామ దేవత శ్రీ గంగమ్మ ఆలయ ప్రధాన వీధులను పరిసరాలను పరిశుభ్రం చేశారు. కార్యక్రమంలో జనసేన మండలాధ్యక్షుడు హరి రాయల్, తెలుగుదేశం పార్టీ నాయకులు నాగభూషణం, మాధవయ్య, పంచాయతీ కార్యదర్శి విజయ్ కుమార్ సచివాలయ సిబ్బంది గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



## భరతమాత గర్వించదగ్గ ముద్దుబిడ్డ మహాత్మా గాంధీ

**ఓజిలి, మేజర్‌న్యూస్:** భారతమాత గర్వించదగ్గ ముద్దుబిడ్డ సత్యం, అహింస మార్గాల ద్వారా శాంతి యుతంగా భారతదేశానికి స్వాతంత్ర్యం తీసుకొచ్చిన మహాత్మా గాంధీ ప్రపంచానికి ఆదర్శప్రాయుడని ఓజిలి ఎంపీడీవో రజనీకాంత్ అన్నారు. జాతిపిత మహాత్మాగాంధీ జయంతి సందర్భంగా అధికారులు నాయకులతో కలిసి స్వచ్ఛభారత్ కార్యక్రమంలో పాల్గొన్నారు. స్వచ్ఛ భారత్ కార్యక్రమంలో ప్రజలు



సైతం పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు. స్వాతంత్ర్య సమరయోధుడు మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా బుధవారం ఓజిలి మండల కేంద్రంలోని ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో రజనీకాంత్ అధ్వర్యంలో మహాత్మా గాంధీ చిత్రపటానికి డిఎల్డిఓ వెంకట శేషయ్య, సర్పంచ్ అద్దూరు గోవిందయ్య,స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు కంకణాల సత్య వరప్రసాద్ నాయుడు, బెల్లం ప్రభాకర్ నాయుడు, పాడి వెంకటసుబ్బయ్య యాదవ్, అట్లా మల్లికార్జున్ యాదవ్, అధికారులు, ప్రజాప్రతినిధులతో కలిసి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన మాట్లాడుతూ సత్యమేవ జయతే అంటూ,అహింసా మార్గంలో స్వాతంత్ర్య పోరాటం చేసి స్వాతంత్ర్యాన్ని తెచ్చి పెట్టిన మహాత్ముని స్మరించుకోవడం అందరి బాధ్యత అని తెలియజేశారు. అనంతరం చుట్టు పరిసరాలను అనంతరం ఓజిలి మండలంలోని వెంకటరెడ్డి పాలెంలో చెత్త సంపద కేంద్రంలో పంచాయతీ కార్యదర్శి షేక్ .సిరాజ్ ఆధ్వర్యంలో సిబ్బందిని శాలువాతో ఘనంగా సత్కరించారు. అనంతరం గాంధీజీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం రోజులు మండలంలోని భట్ల కనుపూరు గ్రామంలో సర్పంచ్ యనమల ఉమామహేశ్వరి ఆధ్వర్యంలో చెత్త సంపద కేంద్రంలో పంచాయతీ కార్యదర్శి, నాయకులు యనమల గురవయ్య, సచివాలయ సిబ్బందితో కలిసి గాంధీజీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో డిఎల్‌డిఓ వెంకట శేషయ్య,పంచాయతీ కార్యదర్శిలు షేక్ సిరాజ్, పెద్ద మస్తానయ్య, వైకాపా యువ నాయకులు బట్ట పృథ్వీ కృష్ణ యాదవ్, సీనియర్ అసిస్టెంట్. రవిబాబు, జూనియర్ అసిస్టెంట్ దిలీప్ కుమార్ , వినయ్ కుమార్, ఓజిలి భాస్కర్,సచివాలయ సిబ్బంది, ఫీల్డ్ అసిస్టెంట్ శివా రాజా, తదితరులు పాల్గొన్నారు.

## దేశ చరిత్రలో గొప్ప వ్యక్తి మహాత్ముడు : కలెక్టర్



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** అహింసనే ఆయుధంగా చేసుకుని బ్రిటిష్ వారిని ఎదిరించి, శాంతియుతంగ పోరాడి దేశానికి స్వాతంత్రాన్ని అందించి చరిత్రలోనే గొప్ప వ్యక్తిగా జాతిపితగా నిలిచారని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్ వెంకటేశ్వర్ తెలిపారు. గాంధీజీ జయంతిని పురస్కరించుకొని ఈస్ట్ పోలీస్ స్టేషన్ వద్ద ఉన్న గాంధీ విగ్రహానికి బుధవారం జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.వెంకటేశ్వర్, కమిషనర్ నారపరెడ్డి మౌర్య, మాజీ ఎమ్మెల్యే సుగుణమ్మ, పార్లమెంట్ అధ్యక్షులు నరసింహయాదవ్ కలసి గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అహింస అనే ఆయుధంతో, అందరిని కలుపుకుని వెళ్లి స్వాతంత్ర్య సాధించిన ఘనత మహాత్మా గాంధీకి దక్కుతుందన్నారు. కమిషనర్ మాట్లాడుతూ కలసికట్టుగా ముందుకు సాగితే గొప్ప విజయాలు సాధించవచ్చన్నారు. సుగుణమ్మ మాట్లాడుతూ పార్టీ స్థాపించిన నాటి నుంచి గాంధీజీ ఆశయాలను అమలు చేస్తూ ప్రజా సంక్షేమం కోసం నిరంతరం శ్రమిస్తున్నామన్నారు. గాంధీ ఆశయాలను కొనసాగిస్తూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ గ్రామ స్వరాజ్యం కోసం అహర్నిశలు శ్రమిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు దంపురి భాస్కర్ యాదవ్, నగర అధ్యక్షుడు వట్టికుంట శంకర్ నారాయణ, బిజీ కృష్ణ యాదవ్, జగన్నాథం, ఆర్ పి శ్రీనివాసులు, మన్యం శ్రీనివాసులు రుద్ర కొట్టే సదాశివం, ఆముదాల తులసీదాస్, పాటకం వెంకటేష్, సత్తు మధుసూదన్ యాదవ్, కరాటి చంద్ర, మునిశేఖర్ రాయల్, చేజర్ల మనోహర్ ఆచారి, ముని రామయ్య, వాలముని, టిడిపి మహిళలు కార్యకర్తలు పాల్గొన్నారు.



## ఏపీలో సుప్రీంకోర్టు బెంచ్ తక్షణమే ఏర్పాటు చేయాలి

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో వివిధ రకాల భూమి తగాదాల పరిష్కారం కొరకు పెండింగ్లో ఉన్నటువంటి అపరిష్కృతమైన కేసుల పరిష్కారానికి సుప్రీంకోర్టు బెంచ్ తక్షణమే ఏర్పాటు చేయాలని సదస్సులో పాల్గొన్న ముఖ్యఅతిథులు పేర్కొన్నారు. శ్రీవేంకటేశ్వర యూనివర్సిటీ సెనెట్ హాల్ లో ఎన్ఎస్ఎల్ఏ వ్యవస్థాపక అధ్యక్షులు సుందరరాజు, మోహన్ అధ్యక్షతన దక్షిణాది ప్రాంతంలో సుప్రీంకోర్టు బెంచ్ అవసరం దాని ఆవశ్యకత అనే అంశంపై సదస్సు నేషనల్ లా స్టూడెంట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సదస్సు నిర్వహించారు. ముఖ్య అతిథులుగా ఎమ్మెల్సీ సిపాయి సుబ్రహ్మణ్యం, ఉస్మానియా యూనివర్సిటీ మాజీ డీన్ వినోద్ కుమార్,బిజెపి రాష్ట్ర స్పోక్స్ పర్సన్ జి.భాను ప్రకాష్‌లు హాజరయ్యారు. జెండాను విడుదల చేశారు. వారు మాట్లాడుతూ భారతదేశ న్యాయ వ్యవస్థ మౌలిక సూత్రం సుపరిపాలన సామాజిక న్యాయం సమాన అని రంగాల్లో భారత పౌరులందరికీ జనాభా తమాషా పద్ధతిగా పంపిణీ న్యాయం జరగాలని అన్నారు. లా కమిషన్ రిపోర్ట్ 2009 సంవత్సరంలో సుప్రీం కోర్టు బెంచీలు దక్షిణాదిలో చెన్నై, హైదరాబాద్, ఉత్తరాదిలో ఢిల్లీ, తూర్పున కలకత్త, పశ్చిమానముంబై ఏర్పాటు చేయాలని సూచించిన దానిని పక్కన పెడుతున్నారు. గతంలో వచ్చిన కమిషన్లను ప్రభుత్వం తక్షణమే సౌత్ ఇండియాలో సుప్రీంకోర్టు బెంచ్‌ని ఏర్పాటు చేయడం సామాన్య ప్రజలకు న్యాయం జరగడానికి సాధ్యపడుతుందని వారన్నారు. జి.భానుప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ దక్షిణాది ప్రాంతంలో సుప్రీంకోర్టు బెంచిన్ ఏర్పాటు చేయాలన్న డిమాండ్ ని స్వాగతిస్తూ నేను భవిష్యత్తులో సుప్రీంకోర్టు బెంచ్ ను సాధించుకోవడంలో బిజెపి పెద్దలు భారత ప్రధానమంత్రి మోడీ, అమిత్ షా లతో మాట్లాడి ఒప్పించి సుప్రీం కోర్ట్ బెంచ్ ఏర్పడడంలో నా వంతు పాత్ర కీలకంగా ఉంటుందన్నారు. ఎమ్మెల్సీ సిపాయి సుబ్రమణ్యం మాట్లాడుతూ సుప్రీంకోర్టు బెంచ్ దక్షిణాది ప్రాంతంలో ఏర్పాటు చేయాలని డిమాండ్ స్వాగతిస్తూ ఈ విషయాన్ని వైయస్ జగన్మోహన్ రెడ్డితో మాట్లాడి అసెంబ్లీ సమావేశాలు జరిగినప్పుడు ఈ డిమాండ్ గురించి చర్చకు వచ్చేలా అసెంబ్లీలో ఉన్న సభ్యులందరినీ ఒప్పించి సుప్రీంకోర్టు బెంచ్ ఏర్పాటు చేయడంలో నా వంతు పాత్ర ఎప్పటికీ ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సీనియర్ అడ్వకేట్ వాసు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## మహాత్మా గాంధీ జీవితం ప్రతి ఒక్కరికి ఆదర్శం

**ఓజిలి, మేజర్ న్యూస్:** మహాత్మా గాంధీ జీవితం ప్రతి ఒక్కరికి ఆదర్శం కావాలని తెలుగుదేశం పార్టీ సీనియర్ నేత బెల్లం ప్రభాకర్ నాయుడు



అన్నారు.బుధవారం మహాత్మ గాంధీ 155 వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సగుటూరు గ్రామంలో సర్పంచ్ పంజా వసంతకుమారి, తెలుగుదేశం పార్టీ నాయకులు బెల్లం ప్రభాకర్ నాయుడు బెల్లం రాజేష్ నాయుడు ఎద్దుల మస్తాన్ రెడ్డి ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ చిత్రపటానికి ,పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. గాంధీజీ సేవలను గూర్చి పలువురు వక్తలు కొనియాడారు . స్వీట్స్ పంపిణీ చేశారు.గాంధీ జయంతి సందర్భంగా పంచాయతీ పారిశుధ్య కార్మికులను ఘనంగా సన్మానించారు.సర్పంచ్ పంజా వసంతకుమారి, తెలుగుదేశం పార్టీ నాయకులు బెల్లం ప్రభాకర్ నాయుడు బెల్లం రాజేష్ నాయుడు ఎద్దుల మస్తాన్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి సుమ, ఫీల్డ్ అసిస్టెంట్ విజయ్ కుమార్, ప్రజాప్రతితులు తదితరులు పాల్గొన్నారు.

## సమ్మర్ స్టోరేజీలో శవమై తేలిన చిన్నారి ఆస్పియా



**పుంగనూరు, మేజర్‌న్యూస్:** చిన్నారి అస్పియా(7) పట్టణంలోని సమ్మర్ స్టోరేజీలో శవమై తేలడంతో పట్టణంలో విషాదఛాయలు అలుముకున్నాయి వివరాల్లోకెళ్తేగత నెల 29వ తేదీ సాయంత్రం ఏడు గంటల సమయంలో ఇంటిముందు ఆడుకుంటూ అదృశ్యమైనది చుట్టుపక్కల వారిని విచారించి నాఆచూకీ తెలియకపోవడంతోఅదే రోజు రాత్రి 9 గంటల 30 నిమిషాలకు పోలీస్ స్టేషన్కు వెళ్లి ఫిర్యాదు చేశారు కేసు నమోదు చేసుకున్న ఎస్పీకి సమాచారం అందించారు. జిల్లా ఎస్పీ మణికంఠ చందోల్ ఆదేశాల మేరకు ముగ్గురు డిఎస్పీలు ఐదు మంది సీఐలు 11 బృందాలుగా ఏర్పడి పుంగునూరు మొత్తం జల్లెడ పట్టినా ఫలితం లేకపోయింది. మంగళవారం సాయంత్రం అనంతపురం రేంజ్ డీఐజీ షిముషి బాజ్ పేయ్ పుంగనూరు చేరుకొని చిన్నారి మిస్సింగ్ గురించి జిల్లా ఎస్పీ మరియు డిఎస్పీలు సిఐలు ఎస్ఐలతో సమీక్ష నిర్వహించడం జరిగింది గత మూడు రోజులు నుండి పట్టణ యువతతో పోలీస్ సిబ్బంది రాత్రి పగలు ఆచూకీ కోసం గాలింపు చర్యలు చేపట్టిన ఫలితం లేకపోయింది. బుధవారం దాదాపుగా 11 గంటల సమయంలో ఫ్రెండ్స్ కళ్యాణమండపం సమీపంలో బావాజాన్ కుమారుడు మమ్మద్ అమున్(9) రోడ్లో వెళ్తుండగా ద్విచక్ర వాహనంపై గుర్తుతెలియని ఇద్దరు వ్యక్తులు మమ్మద్ అమున్ ను చొక్కా పట్టి లాగారు దీన్ని గమనించిన అఫ్రిష్, హైదర్, మన్సూర్, బావ జాన్ వారిని వెంబడించారు. వారు సమ్మర్ స్టోరేజ్ వైపు వెళ్లడంతో వీరు అటుగా వెళ్లారు కోల్డ్ స్టోరేజ్ చుట్టూ పరిశీలిస్తుండగా వారు కనబడలేదు వీరు కోయిల్ స్టోరేజ్ కట్ట పైకి ఎక్కి చూడగా నీటిలో ఏదో బొమ్మ వలె కనబడుతుందని ఒకరితో ఒకరు అనుకున్నారు అప్పుడు సమ్మర్ సమ్మర్ స్టోరేజ్‌లోని నీళ్ల దగ్గరకువెళ్లి చూడగా చిన్నారి శవం నీటిలో తేలుతూ కనబడింది వెంటనే వారు పోలీసులకు ఫిర్యాదు చేయగా సంఘటన స్థలానికి పుంగనూరు సిఐ శ్రీనివాసులు బృందం చేరుకున్నారు. సిఐ ఈ విషయమై ఎస్పికి సమాచారం అందించారు. అప్పటికే ఈ వార్త పుంగనూరు పరిసర ప్రాంతాలలోని ప్రజలకు తెలియడంతో తండోప తండాలుగా అక్కడికి చేరుకున్నారు. శవాన్ని పోస్టుమార్టం నిమిత్తం పుంగునూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు జిల్లా ఎస్పీ మణికంఠ చందోలా జాయింట్ కలెక్టర్ విద్యా ధరణి హుటాహుటిన ప్రభుత్వ ఆసుపత్రికి చేరుకున్నారు వారి పర్యవేక్షణలో ప్రభుత్వ మెడికల్‌ఆఫీసర్ మధుసూదనాచారి డాక్టర్ బృందం శవానికి పోస్టుమార్టం నిర్వహించారు. చిన్నారి శవాన్ని తల్లిదండ్రులకు అప్పగించారు. ఈ విషయమై ఎస్పీ విలేకరులతో మాట్లాడుతూ చిన్నారి శరీరంపై ఎటువంటి గాయాలు లేవని అవయవాల నమూనాలను తిరుపతి ల్యాబ్ పంపి ల్యాబ్ నివేదికల ఆధారంగా కేసు దర్యాప్తు చేస్తామన్నారు ఈ కేసుకు సంబంధించిన కిడ్నాపర్లను త్వరలోనే కనిపెడతామన్నారు.






## రాస్ ఆధ్వర్యంలో గాంధీ జయంతి

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ :** రాస్–జన్ శిక్షణ్ సంస్థాన్ ఆధ్వర్యంలో బుధవారం గాంధీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వెంకటరత్నం, రిటైర్డు ప్రధానోపాధ్యాయులు జన్ శిక్షణ్ సంస్థాన్, డైరెక్టర్ డా॥ఎం.మోహన్ పాల్గొని గాంధీ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వెంకటరత్నం మాట్లాడుతూ గాంధీజీ జీవిత చరిత్ర గురించి వివరించి, ఆయన ఆశయాలు, చేసిన సేవలు, పోరాడిన ఉద్యమాల గురించి తెలియజేశారు. అలాగే సమాజంలో ఎలా ఉండాలో చెప్పారు. డా? ఎమ్.మోహన్ మాట్లాడుతూ మన సమాజంలో శుభ్రత, ప్లాస్టిక్ నివారణ, స్వచ్ఛ భారత్ గురించి తెలియజేశారు. అంతేకాకుండా జన్ శిక్షణ్ సంస్థాన్ నిర్వహించే వివిధ రకాల చేతివృత్తులు ప్రధాన మంత్రి విశ్వకర్మ కార్యక్రమం గురించి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జన్ శిక్షణ్ సంస్థాన్ సిబ్బంది డా బి.సుధాకర్ రెడ్డి, ఎమ్.హరిబాబు, కె. కళావతి, రిసోర్స్ పర్సన్స్ 120 మంది మహిళలు పాల్గొన్నారు.

## మేనకూరులో ఘనంగా గాంధీ జయంతి వేడుకలు

**నాయుడుపేట, మేజర్ న్యూస్:** నాయుడుపేట మండలంలోని మేనకూరులో మహాత్మా గాంధీ 155వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సూళ్లూరుపేట ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ తెలుగుదేశం పార్టీ నాయకులతో కలిసి మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. సత్యమేవ జయతే అంటూ అహింసా పద్ధతిలో మహాత్మా గాంధీ దేశానికి స్వాతంత్రాన్ని తీసుకువచ్చారని కొనియాడారు.అనంతరం చెత్త నుంచి సంపద తయారు చేసే కేంద్రాన్ని పునః ప్రారంభించారు. ఈ సందర్భంగా పారిశుద్ధ్య కార్మికులను సన్మానించారు.ఈ కార్యక్రమంలో మాజీ పార్లమెంట్ సభ్యులు నెలవల సుబ్రహ్మణ్యం,నాయుడుపేట జడ్పిటిసి సభ్యులు కట్టా జ్యోతి రెడ్డి, తెలుగుదేశం పార్టీ నాయకులు కట్టా వెంకటరమణారెడ్డి,సన్నారెడ్డి చంద్రశేఖర్ రెడ్డి,మైలారి రాజశేఖర్, పసల గంగా ప్రసాద్,సెల్వం,నానా బాల సుబ్బారావు,దేవారెడ్డి నాగేంద్ర రెడ్డి, ఖలీల్, కాపులూరు చక్రపాణి, చిందేటి సుజాత,ఎంపీటీసీ సభ్యులు కె .చెన్నకేశవులు, మేనకూరు సర్పంచ్ సురేష్, పలువురు తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# మహిళలు ఆర్ధిక స్వావలంబన సాధించాలి

**– మెప్మా అర్బన్ మార్కెట్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే అమరనాథ రెడ్డి**



**పలమనేరు మేజర్ న్యూస్ :** మహిళలు ఆర్థిక స్వాలంబన సాగించే దిశగా అడుగులు వేయాలని పలమనేరు శాసనసభ్యులుఎన్. అమర్నాథరెడ్డి పేర్కొన్నారు. పురపాలక సంఘ కార్యాలయ ఆవరణలో మెప్మా ఆధ్వర్యంలో బుధవారం జరిగిన మెప్మా అర్బన్ మార్కెట్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మహిళా సంఘ సభ్యులనుద్దేశించి ఆయన ప్రసంగించారు. మహిళా సంఘ సభ్యులు తయారు చేసే ఉత్పత్తులను మార్కెటింగ్ సౌకర్యము, విక్రయించే అవకాశం కల్పించుటకు ప్రభుత్వము మెప్మా బజార్లను నిర్వహిస్తున్న దన్నారు. పొదుపు సంఘాలకు బ్యాంకు రుణాలను ఇప్పించడమే కాకుండా వారు ఇతరులపై ఆధారపడకుండా ఆర్థిక స్వలంబన సాధించే దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. ఇందులో భాగంగానే మహిళ అర్బన్ మార్కెట్లను ఏర్పాటు చేసి నాణ్యమైన వస్తువులను అందుబాటులోకి తేవడం మార్కెటింగ్ సదుపాయం కల్పించడంతో పాటు విక్రయించే అవకాశాన్ని కూడా కల్పించడం జరుగుతుందన్నారు. చేతి వృత్తులు కుటీర పరిశ్రమల ద్వారా తయారు చేసే ఉత్పత్తులను పట్టణవాసులు కొనుగోలు చేసి వారిని ప్రోత్సహించాలని కోరారు. పొదుపు సంఘాల బలోపేతానికి ప్రభుత్వం తోడ్పాటునందిస్తోందని మహిళలు మగవాళ్ళకు ధీటుగా ఆర్థిక అభివృద్ధి సాధించాలని సూచించారు. అనంతరం మహిళా సంఘాల సభ్యులు తయారు చేసిన ఉత్పత్తులను ఆయన పరిశీలించారు. తదనంతరం మున్సిపల్ పారిశుధ్య కార్మికులను ఆయన సన్మానించారు. ఈ కార్యక్రమాలలో మున్సిపల్ కమిషనర్ రమణారెడ్డి, మెప్మా సీఎంఎం వి.బాబా, సీఈవోలు జయంతి, ధనలక్ష్మి, ఎస్ఎల్ఎఫ్, ఆర్పీ లు, ది బాలాజీ కో–ఆపరేటివ్ సూపర్ బజార్ అధ్యక్షులు ఆర్.వి.బాలాజీ, తెలుగుదేశం పార్టీ నాయకులు కుట్టి,గిరి, సుబ్రహ్మణ్యం గౌడు, నాగరాజు, ఖాజా, కిరణ్, దీపికా కృష్ణమూర్తి, బి ఆర్ సి కుమార్, నాగరాజ్, శ్రీధర్, చాన్ భాష, తాతయ్య,జగ్గా,వీరప్ప,వెంకటరమణ,తదితరులు పాల్గొన్నారు.

## ఉయ్యాల వ్యవసాయ భూమిలో ఇంకుడు గుంతలకు భూమి పూజ

**శాంతిపురం మేజర్ న్యూస్:** మండల పరిధిలోని మఠం గ్రామంలో



బుధవారం రైతులు జాతిపిత మహాత్మా గాంధీ జయంతిని పురస్కరించుకుని వ్యవసాయ పొలంలో గాంధీజీ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు.జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో భాగంగా వ్యవసాయ పొలంలో ఇంకుడు గుంతలను తవ్వడానికి రైతులు భూమి పూజ చేశారు.ఈ సందర్భంగా పలువురు టిడిపి నాయకులు మాట్లాడుతూ ప్రతి రైతు తమ పొలాల్లో ఇంకుడు గుంతలు ఏర్పాటు చేసుకోవడం ద్వారా భూగర్భ జలాలు వృద్ధి చెందుతుందన్నారు.ప్రతి రైతు తప్పనిసరిగా తమ పొలాలలో ఇక్కడ గుంతలను ఏర్పాటు చేసుకోవాలని రైతులకు ఈ కార్యక్రమంలో మఠం గ్రామపంచాయతీ సర్పంచ్ మురళి, ఎ.రవి, ఎ.మంజునాథ్ ,సి.హరి,వెంకటేష్ వెంకటముని తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మహాత్మా గాంధీ జయంతి వేడుకలు

**శాంతిపురం మేజర్ న్యూస్ :**మండల సచివాలయంలో బుధవారం గాంధీ జయంతి పురస్కరించుకుని మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఏపీ ఆర్ కుమార్,తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు విశ్వనాథ నాయుడు జాతిపిత మహాత్మా గాంధీ,భారత మాజీ ప్రధానమంత్రి లాల్ బహదూర్ శాస్త్రి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహాత్మా గాంధీ అడుగుజాడల్లో ప్రతి ఒక్కరు ఎందుకు సాగాలన్నారు.సత్యం అహింస అస్త్రాలుగా చేసుకుని దేశానికి స్వాతంత్రం తెచ్చిపెట్టిన మహనీయుడు అని అన్నారు.శాంతియుత మార్గంలో ప్రతి ఒక్కరూ ముందుకు సాగాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు, హేమమాలిని ఇఓపిఆర్డి రవి నాయక్ జూనియర్ అసిస్టెంట్ నంజుండరావు రావు పలువురు టిడిపి నాయకులు మండల మాజీ



టిడిపి అధ్యక్షులు విజయరామిరెడ్డి పీవీ నాగరాజు ఉయ్యాల జయరాంరెడ్డి పాల్గొన్నారు.